సంపుటం 11 సంచిక 328

స్థాపితం 1925 రిజిష్టరు నంబరు 45

గోలకొండపత్రిక

11—12—1958 హైదరాబాద్ గురువారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

4 పేజీలు 7 నయా పైసలు

మానవహక్కుల పరిరక్షణ

బొంబాయి, డిసెంబర్ 10:

మానవాళి తగిన ప్రాథమిక స్వాతంత్ర్యాలకల్గి ఉండాలని అప్పుడే నాగరికత పరిరక్షింపబడగలదని ప్రధాని నెహ్రూ 'మానవహక్కుల దినోత్సవ' సందర్భంగా నేడు ప్రకటించారు.

కనీసహక్కులు లేనిది జీవితం భయం అస్తిమితత్వం విభేదాలతో నిండిపోగలదు- అన్న సందేశాన్ని "మానవ హక్కులు" అనుపేరుతో ఫిలిప్స్ డివిజన్ వారు తీసిన డాక్యుమెంటరీ చిత్రాని కి సందేశమిచ్చారు.

గ్వాలియర్ మున్సిపాలిటీ వివాదం

గ్వాలియర్ డిసెం 10

మేయర్ డిప్యూటీ మేయర్ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌లకు వేతనాలు ఇచ్చుటకై గ్వాలియర్ మున్సిపల్ కార్పొరేషన్ చేసిన తీర్మానాన్ని ఆచరణలో పెట్టుటను నిలుపుచేస్తూ మధ్యప్రదేశ్ హైకోర్టు గ్వాలియర్ బెంచి ఉత్తర్వు చేసినది.

న్యాయమూర్తులు అబ్దుల్ హకీంఖాన్, శివదయాళ్ శ్రీ వాత్సవ అపోజిషన్ పార్టీ పెట్టుకున్న పిటిషన్‌పై స్టే ఆర్డరు ఇచ్చారు.

జిల్లా పరిషత్తులు పంచాయత్ లబిల్లు సెలెక్టుకమిటీకి నివేదన

ప్రజాసహకార సాధనకు ఈబిల్లు ప్రగతిశీలకమైనదని శ్రీ వి.బి.రాజు

బిల్లులోని వివిధాంశాలపై ప్రతిపక్షసభ్యులవిమర్శ

హైదరాబాద్, డిసెం 10

రెండురోజుల చర్చ అనంతరం పంచాయత్ సమితులు జిల్లా పరిషత్తుల బిల్లును రాష్ట్రశాసనసభ నేడు జాయింట్ సెలక్టు కమిటీకి నివేదించినది.

బిల్లుపై చర్చకు సమాధానమిస్తూ ప్లానింగ్ మంత్రి వి. బి. రాజు బల్వంతరాయ్ మెహతా కమిటీ సిఫారసుల అనుగుణ్యముగా ఈ బిల్లు రూపొందించబడిందని వివరించారు.

రాష్ట్రప్రభుత్వం ఈ కమిటీ సిఫారసుల అమలుద్వారా అధికార వికేంద్రీకరణకు అభివృద్ధి పనుల నిర్వహణలో ప్రజాసహకార సాధనకు ఇంతకుక్రితం ఇచ్చిన వాగ్దానాన్ని పూర్తిచేస్తున్నదని అన్నారు వీరు. ప్రజాసంస్థలకు ఎక్కువ ప్రాధాన్యాన్ని ఇచ్చుట అవి సమర్థవంతంగా నిర్వహింపబడేలా చూచుటకు ఈ బిల్లు ఉద్దేశింపబడినదని ఈ బిల్లుద్వారా రాష్ట్రస్థాయిలోగల రాజకీయ విద్వేషాలు గ్రామస్థాయిలోనికి దిగుమతి చేయబడగలవన్న వాదనను ఖండించారు ప్లానింగ్ మంత్రి. ప్రభుత్వ ఉద్దేశాలకు ఏవో పెడ అర్థాలను అంటగట్టరాదని తమను ఎన్నుకొన్న ప్రజలపై ప్రభుత్వానికి విశ్వాసం లేదనడం సరికాదని అన్నారు.

స్వాతంత్ర్యానంతరం అధికారం కేంద్రస్థాయిలో పార్లమెంటులోను రాష్ట్రస్థాయిలో శాసనసభలోను కేంద్రీకృతమైనది. ప్రభుత్వం అభివృద్ధి సాధనలో ప్రజల ఉత్సాహాన్ని వినియోగించుకొనుటకై అధికారాన్ని వికేంద్రీకరింపవలసున్నదని శ్రీ వి.బి. రాజుగారు తెలిపారు.

ప్రభుత్వం ఈ బిల్లుద్వారా బ్లాక్ స్థాయిలలో పంచాయత్ సమితుల ఏర్పాటుచేసి అభివృద్ధి కార్యక్రమాల రూపొందించి వానిని అమలు పరచే అధికారాన్ని ప్రజాప్రతినిధులకు ఇవ్వదలుస్తున్నది. సమితుల వ్యవహారాల్లో ప్రభుత్వం జోక్యం కల్పించుకొనదు అని స్పష్టీకరించారు.

సమితులకు అవసరమైన సాంకేతిక ఆర్థిక తదితర సహాయాన్ని రాష్ట్రప్రభుత్వం యివ్వగలదన్నారు. ప్రజాస్వామ్యంలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల సహాయ సహకారాలు అవసరం. అందుకొరకే ఇట్టి ప్రగతిశీలకమైన శాసనం తీసుకొని రాబడుతున్నది. పొరుగుదేశాలలో పరిస్థితిని మనం చూస్తూనేఉన్నాం. మేహతా కమిటీ సిఫారసులను అనుసరించే సమితులనిర్మాణానికి పరోక్షఎన్నికల విధానం స్వీకరింపబడుచున్నది. యీ కమిటీయే జిల్లాపరిషత్తులకు కలెక్టర్ చైర్మన్‌గా ఉండాలని ప్రతిపాదించినది. ఇందువలన ప్రభుత్వపు వివిధ శాఖల అధికారికి సమితులకు ప్రత్యక్ష సంబంధం ఏర్పడగలదు. సమితులకు పూర్తి అధికారాలున్నా కార్య నిర్వహణ అధికారాలు బి.డి.ఓ. లకు ఇవ్వబడినవని వివరించారు. ప్రస్తుత పరిస్థితులలో పూర్వపు జిల్లాబోర్డులు పనికిరావు కావున సమితులు ఏర్పరచబడుచున్న వన్నారు.

శ్రీ రాజు సమాధానానికి ముందు ఈబిల్లుపై రెండురోజుల చర్చను సమాప్తము చేస్తూ సోషలిస్టుగూర్పు నాయకుడు పి నరసింగరావు బిల్లు నిరాశాజనకంగా ఉన్నదని, దీనిని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరారు. తెలంగాణాలోగల నామినేటెడ్ జిల్లాబోర్డుల స్థానే జిల్లాపరిషత్తులను ఏర్పరచవచ్చునన్నారు. సమితులనిర్మాణానికి ప్రత్యక్ష ఎన్నికల విధానము గ్రహింపబడలేదని వీని నిర్వహణలో ప్రభుత్వ జోక్యం అధికంగా ఉండగలదని అన్నారు.

ఇంకా నేటి చర్చలో కె.ఎల్. నరసింహారావు, రాములు (కాం), దొడ్డ నరసయ్య (కమ్యూ), సుదర్శనరావు [కాం], ఎస్. వెంకయ్య [కాం], పాపారావు [నేప], శివయ్య (కాం), రాజగోపాలవాయడు కాం), పెద్దన్న [కాం], ఎరుకు నాయుడు (కాం) పాల్గొన్నారు.

జాయింట్ సెలక్టు కమిటీలో ఈ దిగువ అసెంబ్లీ సభ్యులున్నారు:-

శ్రీయుతులు వి బి. రాజు, కె-బ్రహ్మానందరెడ్డి. డి- సంజీవయ్య. (మంత్రులు) వై. ఆదినారాయణరెడ్డి ఎ చిదంబరరెడ్డి వెంకటరాజు, టి. వి. రాఘవులు, ఆర్- ఎల్. ఎస్. దొర, పి రంగారెడ్డి, పేట బాపయ్య, సాగి సూర్యనారాయణరాజు, ఆర్. వరసింహారెడ్డి శ్రీమతి కనక రత్నమ్మ డాక్టర్ ఎ. బి- నాగేశ్వరరావు. పి- వి- నరసింహారావు షహబొద్దీన్ అహ్మద్ ఖాన్, ఆర్. బి- రామకృష్ణరాజు, సత్యనిరాజు, రావినారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ఎమ్. నాగిరెడ్డి, వి- విశ్వేశ్వరరావు. రాజమల్లు, వావిలాల గోపాలకృష్ణయ్య.

కొత్తఢిల్లీ, డిసెంబర్ 10

జాతికి నూతన సంవత్సర సందేశాన్ని ఇమ్మని ఒక పత్రికా ప్రతినిధి కోరగా ప్రధాని నెహ్రూ నడుం బిగించి కష్టించిపనిచేయాలనిఅన్నారు.

కాలువ నీటివివాదంలో వాషింగ్‌టన్‌నందు సంప్రదింపులు

వాషింగ్‌టన్, డిసెం 10

సింధు నదీజలాల పంపకాల విషయమై సమష్టి సంప్రదింపులను ప్రపంచ బ్యాంకు కార్యాలయంలో ఇండియా, పాకిస్తాన్ ప్రతినిధులు జరిపారు. 1952 నుండి కాలువ నీటి వివాదంలో ఉభయదేశాలమధ్య ప్రపంచబ్యాంకుమధ్యవర్తిత్వాన్ని నెరపుతున్నది.

గత వారంలో ఈ సంప్రదింపులు ప్రారంభింపబడినప్పటినుండి వీనిగూర్చి ఇంతవరకు ప్రపంచ బ్యాంకుగాని లేక వివాదగ్రస్త పక్షాలలో ఏ ఒకటిగాని చర్చల సరళినిగూర్చి ఎట్టి ప్రకటన చేయలేదు. దాదాపు మూడువారాలలో ఈ సంప్రదింపులు పూర్తికాగలవని ఆ మీదట బ్యాంకు ఉపాధ్యక్షులు ఇల్లిఫ్ వీనిని గూర్చి ప్రకటన చేయగలరని బ్యాంక్ ప్రతినిధి ఒకరు నేడు సూచించారు.

మహబూబ్‌నగర్ మున్సిపల్ బడ్జెటు

మహబూబ్‌నగర్, డిసెంబర్10

మహబూబ్‌నగర్ మున్సిపల్ కౌన్సిల్, ప్రెసిడెంట్ ఇబ్రాహిం అలి అన్సారీ అధ్యక్షతన సమావేశమై వచ్చే సంవత్సరపు బడ్జెటును ఆమోదించినది, ఇందు అంచనా వేయబడిన ఆదాయం రు. 174811 ఖర్చు రు.157628. ఇందు పారిశుధ్యకార్యాలకై రు 17వేలు ప్రత్యేకింపబడినవి.

కమ్యూనిస్టుల హయాంలో 336 సమ్మెలు!

త్రివేండం, డిసెం 10

ప్రస్తుత కమ్యూనిస్టు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కేరళలో 336 సమ్మెలు జరిగినవని కార్మిక మంత్రి శ్రీ థామస్ నేడు శాసనసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూఅన్నారు.

నేడు మంత్రుల కార్ల పికెటింగ్ సందర్భంగా 10 మంది ఆర్. ఎస్.పి. కార్యకర్తలు అరెస్టయినారు.

వినోబాభావే కృషి మహోన్నతమైనది

ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, డిసెం 10

భారతదేశంలో వినోబాభావేకృషి మహోన్నతమైనదని ప్రధాని నెహ్రూ అన్నారు.

త్వరలో వినోబాను కలవడానికి వెడుతున్న నెహ్రూ ఆయనను కలవడం ఎప్పుడూ సంతోషంగా ఉంటుందన్నారు.

జీవితవైఖరి మున్నగు విషయాలలో ఆయనతో భిన్నించినా ఆయనపై తనకు చాల గౌరవమని నెహ్రూ అన్నారు. అయననుండి చాల నేర్చుకొనడానికి ప్రయత్నం చేస్తున్నానన్నారు.

.....

చిన్మయ మిషన్ హైదరాబాద్‌శాఖ

14వ తేదీన తొలి వార్షికోత్సవం

హైదరాబాద్, డిసెం 10

హిమాయత్‌నగర్‌లోని అనసూయ విలాలో 14 వ తేదీ ఆదివారం ఉదయం 6 నుండి సాయంత్రం 6 వరకు చిన్మయ మిషన్ హైదరాబాద్‌శాఖ తొలి వార్షికోత్సవం జరుగుతుంది. తిరుపతి దేవస్థానం [బాలాజీ భవన్] లో ఈ మిషన్ సభ్యుల సమావేశమందు ప్రభుత్వ పురాతత్వశాఖ డైరెక్టరు డా॥ పి. శ్రీనివాసాచారిగారు పనంగిస్తారు. సమయం సాయంత్రం 6-30 నిముషాలు.

పే కమిటీ సిఫార్సులు

17వ తేదీన మంత్రి మండలి పరిశీలన

హైదరాబాద్, డిసెంబర్ 10

డిసెంబర్ 17 వ తేదీనమంత్రి వర్గం సమావేశమై పే కమిటీ నివేదికను పరిశీలిస్తుందని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు రాష్ట్ర శాసనమండలిలోనూ, ఆ తరువాత శాసనసభలోనూ ప్రకటించారు.

శాసనమండలిలో శ్రీ సింగరాజు రామకృష్ణయ్య ప్రశ్నకు జవాబిస్తూ పే కమిటీ తమ తొలి నివేదికనే సమర్పించినదనీ, దాన్ని ప్రభుత్వం పరిశీలించిన తరువాత ప్రచురించడం జరుగుతుందని అన్నారు.

పే కమిటీ సిఫార్సుల అమలుకు కోట్ల రూపాయలు అదనంగా కావాలనీ, అందువలన వాటిపై తొందరపడి ఎట్టి నిర్ణయాన్నీ ప్రభుత్వం గమనికొనదనీముఖ్యమంత్రిఅన్నారు. ఆడబ్బును యితరశాఖల రాబట్టవలసి ఉంది

శాసనసభలో శ్రీ పగడబోటయ్య ప్రభృతుల ప్రశ్నకు ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి సమాధానమిస్తూ పే కమిటీసిఫార్సులు పరిశీలించబడుతున్నవన్నారు. ముఖ్యమంత్రి జోక్యం కలిగించుకొని యీ విషయమై నిర్ణయం గైకొనడానికి సంవత్సరాలు, నెలలు అవసరం లేదనీ, కొన్ని రోజులు పట్టవచ్చునని అన్నారు.

ఆ నివేదికపై కొన్ని ప్రతికూల ఊహాగానాలను ప్రచురించినవనీ ప్రభుత్వం యిప్పుడే ఏమీ చెప్పదలచడం లేదనీ ముఖ్యమంత్రి అన్నారు.

ప్రజల అవసరాల దృష్ట్యా ప్రణాళిక

రూపొందించబడాలని తృతీయ ప్రణాళికపై ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ డిసెం 10

తృతీయ పంచవర్ష ప్రణాళికను రూపొందించడంలో ప్రజల అవసరాలు పరిగణనకు తీసుకోబడుతాయని ప్రధాని నెహ్రూ నేడు విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

దేశంలో జనాభా పెరుగుతున్నది వారి అవసరాలూ ఎక్కువవుతున్నవి. తృతీయ ప్రణాళికలోనే ప్రజలందరి యొక్క అన్ని అవసరాలనూ తీర్చడం సాధ్యం కాకపోయినా "పెద్ద ఎత్తులో శక్తికొలది" ప్రభుత్వం యీ అవసరాల సమస్యను ఎదుర్కొవాలని నెహ్రూ అన్నారు

లేకుంటే యీఅవసరాలు ఎక్కువై తరువాత కంట్రోలుకు సాధ్యపడవు. జాప్యంచేస్తే తరువాత మంత భారమవుతుంది.

జాప్యంవలన తరువాత భారం ఎక్కువవడాన్ని వివరిస్తూ ప్రభుత్వం ప్రథమ పంచవర్ష ప్రణాళికలోనే ఒక ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్ప సంకల్పించినదనీ, కాని అది జరగనందున ద్వితీయ ప్రణాళికలో దాన్ని చేర్చడం వలన ఎన్నో ప్రాజక్టులకు అవరోధం కల్గిందనీ అన్నారు.

తృతీయ ప్రణాళిక పరిమితి యింకా నిర్ణయించబడలేదనీ, అందువలన ఆ విషయమై ఏమీ చెప్పలేననీ నెహ్రూ అన్నారు.

తృతీయ ప్రణాళికను అక్కడో ఫ్యాక్టరీ, యిక్కడో ఫ్యాక్టరీ నెలకొల్పాలనే దృష్టితోగాక పరిస్థితి అవసరాలను ఎదుర్కొనే దృష్టితో చూడాలని నెహ్రూ అన్నారు. పరిస్థితి అవసరాలంటే రక్షణ అవసరాలు మున్నగు వాటితోబాటు భారత ప్రజల అవసరాలను తీర్చడమని నెహ్రూఅన్నారు.

ప్రజావసరాల్ని లెక్కపెట్టడంలో యిప్పటి జనాభా అవసరాలనేగాక యికముందు 10 లేక 15 సంవత్సరాలలో రాగల జనాభా అవసరాల్ని కూడ పరిగణించవలసి ఉంటుందని నెహ్రూ అన్నారు. ప్రజలకు అత్యవసరమైనవి తిండి, బట్టా అనీ, దేశం వీటిని తీర్చాలనీ నెహ్రూ అన్నారు.

మంచి విత్తనాలు, ఎరువులవాడకం, ఉత్తమ సేద్య పద్ధతులతో ఆహారోత్పత్తిని పెంచవచ్చునన్నారు అందువలన దేశం రసాయనిక ఎరువుల్ని, పచ్చి ఎరువుల్ని ఉత్పత్తి చేయాలి.

పరిశ్రమలకు సంబంధించినంత వరకూ ఇండియాకుచిన్నయంత్రాల్ని ఉత్పత్తిచేసే పెద్ద యంత్రశాలులు కావాలి, అవి యీ దేశంలో తయారుకాకుంటే విదేశ మారకం మరింత వ్యర్థమవుతుంది

దేశ పురోభివృద్ధి నెమ్మదిగా జరగరాదనీ, త్వరితగతిని సాగాలనీ ఆయన న్నారు.

సోషలిజాన్ని పూర్తిగా సాధించడానికి భారతదేశం అనేక పంచవర్ష ప్రణాళికల్ని అమలుజరపాలని నెహ్రూ అన్నారు విదేశీ సహాయం అవసరమే అయినా దేశాభ్యున్నతి దానిపైనే ఆధారపడి లేదనీ, ప్రజలు కష్టించి పనిచేసి అధికోత్పత్తిని సాధించడంపైనే అది ఆధారపడి ఉన్నదనీ నెహ్రూ అన్నారు.

కాంట్రాక్టర్లకు అదనంగా రు. 62 వేల చెల్లింపు

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో ఒక సంఘటన

హైదరాబాద్, డిసెం 10

సాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణపు పనుల్లో ఒక కాంట్రాక్టరు కంపెనీకి చెల్లించవలసిన దానికన్నా పొరబాటున రు. 62వేలు ఎక్కువ చెల్లించబడినదని బయట మొత్తం కాంట్రాక్టర్ ప్రభుత్వంవద్ద దిపాజిటుచేసిన డబ్బునుండి తిరిగి తీసుకొనబడినదని కాంట్రాక్టర్‌కు ఈ విధంగా ఎక్కువ డబ్బు చెల్లింపబడినందుకుగాను అందుకు సంబంధించిన అధికారులు సస్పెన్షన్‌లో ఉంచబడినారని ఎం. నాగిరెడ్డివేసిన ప్రశ్నకు ఇరిగేషన్ మంత్రి జె వి. నరసింగరావు నేడు శాసనసభలో తెలిపారు.

రైలుక్రిందపడిన ట్రక్కులో యిద్దరిమృతి

కలకత్తా, డిసెంబరు 10

భిలాయ్, కుంహారిమధ్య హౌరా-నాగపూర్ ప్యాసింజర్ లెవల్ క్రాసింగ్ వద్ద ఒక ట్రక్ పైకండిపోగా అందున్న వారిద్దరు చనిపోయారు. మరో ముగ్గురికి గాయాలు తగిలినవి. అతరువాత గంటకు రైలు ప్రయాణాన్ని సాగించినది.

...—

శ్రీ జె. వి. ఢిల్లీ ప్రయాణం

హైదరాబాద్, డిసెంబరు 10

డిసెంబర్ 22న జరిగే కేంద్ర వరదనిరోధకబోర్డు సమావేశంలోపాల్గొనే నిమిత్తం ఇరిగేషన్ మంత్రి శ్రీ జె. వి. నర్సింగరావు డిసెంబర్ 20వ తేదీన విమానంలో బయలుదేరి ఢిల్లీ వెడుతారు. ఆ మరునాడాయన కేంద్ర మంత్రితో చర్చలుజరుపుతారు. మళ్ళీ డిసెంబర్ 24న విమానంలో హైదరాబాదుకు తిరిగి వస్తారు.

3 బిల్లులకు శాసన మండలి ఆమోదం

గ్రామపంచాయతీల ప్రాతిపదికగా పునర్నిర్మాణం సాగవలెనని రెవెన్యూమంత్రి

హైదరాబాద్, డిసెంబర్ 10

శాంతిక అస్తి మద్రాస్ సప్లిమెంటరీ [ఆంధ్ర ప్రదేశ్ విస్తరణ] బిల్లు, భారతీయ భూగర్భ నిధుల [ఆంధ్ర ప్రదేశ్ విస్తరణ] బిల్లు, పశువుల అక్రమ ప్రవేశ (ఆంధ్ర ప్రదేశ్ విస్తరణ) బిల్లులు నేడు రాష్ట్ర శాసనమండలిచే ఆమోదింపబడినవి.

రెవెన్యూమంత్రి తరపున తొలి బిల్లును స్థానిక స్వపరిపాలనామంత్రిడి. సంజీవయ్య ప్రతిపాదించారు- మిగతా రెండుబిల్లులనుస్వయంగా రెవెన్యూ మంత్రే ప్రతిపాదించారు.

శాంతిక అస్తులకు సంబంధించిన బిల్లు ఆంధ్ర ప్రాంతంలో అమలునందు కలది తెలంగాణా ప్రాంతంలో విస్తరింప జేయబడుచున్నది ఈ బిల్లు ఉద్దేశం ఉభయ ప్రాంతాలలోగల ఒకేవిధమయిన శాంతిక శాసనాల ఏకీకృతం చేయడమై ఉన్నదని మంత్రి డి. సంజీవయ్య తెలిపారు- భారతీయభూగర్భ నిక్షేపాల బిల్లుగూడా తెలంగాణా ప్రాంతానికి వర్తింప చేయుటకు ప్రతిపాదింప బడినట్టిదే. ఈ బిల్లులో నిధి నిక్షేపాల వర్తమానాన్ని ప్రభుత్వానికి తెలిపినవారికి బహుమతి ఇచ్చేందుకు తగిన అవకాశం కలదని శాసన ప్రత్యేకంగా ఇందుకు ఒక నిబంధనను జొనిపించ వలసిన అవసరంలేదని ఈ బిల్లుపై జరిగిన చర్చ సందర్భంగా రెవెన్యూమంత్రి తెలియచేశారు.

పశువుల అన్యస్థల ప్రవేశ బిల్లును ప్రతిపాదిస్తూ రెవెన్యూ మంత్రి ఇట్టి పశువులకై చెల్లింప వలసిన జరిమానా రేట్ల నిర్ణయాధికారం కలక్టర్‌కు ఇవ్వబడుతున్నదని పంచాయత్‌ల అధ్యక్షులు ఈ జరిమానాల వసూలు చేయాలని వివరించారు. పంచాయతీలు ఈ జరిమానాల సరిగా వసూలు చేయవని పక్షపాతం చూపబడగలదని కొందరుచేసిన ఆరోపణలపై అట్టిఅవకతవకల నిర్మూలించాలన్నారు. సమీప భవిష్యత్తులో మరో పదివేల గ్రామాలలో పంచాయత్‌లు ఏర్పరచబడగలవన్నారు. వీని ప్రాతిపదికపైననే దేశపునర్ నిర్మాణం సాగగలదని సూచించారు.

1.5 లక్షల టన్నుల బియ్యం సేకరణ

లక్నో, డిసెం 10

ముతకరకం బియ్యాన్ని 1 5 లక్షల టన్నులు సేకరింప ఉత్తరప్రదేశ్ ప్రభుత్వము నిర్ణయించింది ఈబియ్యం అవసర సమయాలలో వాడబడగలదు

ఏలూరులో తొలి ఆరోగ్య కేంద్రస్థాపన

ఏలూరు, డిసెం 10

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల మంజూరుచేసిన స్కీమును అనుసరించి ఇక్కడ ధన్వంతరి దేవాలయంలో తొలి ఆరోగ్య కేంద్రంస్థాపించబడినది. దీనికి ఆంధ్ర ఆయుర్వేదబోర్డు అధ్యక్షులు డాక్టర్ ఎ. లక్ష్మీపతి ప్రారంభోత్సవం చేశారు. ధన్వంతరి పూజ తర్వాత పిల్లలకు పాలు పంచబడినవి.

విద్యార్థుల్లో క్రమశిక్షణ లోపించిన కారణం

ఉపాధ్యాయులు స్నేహపూర్వకంగా వారిని కంట్రోలు చేయలేకపోవడమే

న్యూఢిల్లీ, డిసెం 10

విద్యార్థుల్ని స్నేహ పూర్వకముగా ఉపాధ్యాయులు కంట్రోలు చేయకపోవడంవలననే విద్యార్థులలో క్రమశిక్షణ లోపిస్తున్నదని ప్రధానినెహ్రూ నిన్న యిక్కడ బేసిక్ విద్య జాతీయ సంస్థ ఏర్పాటు చేసిన రెండు వారాల శిక్షణ కోర్సుకు వివిధ రాష్ట్రాలనుండి వచ్చి పాల్గొన్న వారినుద్దేశించి ప్రసంగిస్తూ అన్నారు.

పరిణామ శిక్షణ, రిఫ్రషర్ కోర్సులు, ఉపాధ్యాయుల సమావేశాలు అవసరమని ఆయన సూచించారు.

మనం యిప్పుడు పెద్ద మార్పు కాలంలోఉన్నామనీఅందువలపక్షపాతించి పనిచేయాలనీ ఆయనన్నారు.

పిల్లల మనస్సు సక్రమంగా అభివృద్ధిచెందడానికి బేసిక్ విద్యఅత్యవసరమని నెహ్రూ అన్నారు.

షెడ్యూలు కులాలు, ట్రైబ్స్ సంక్షేమం

1957-58లో జరిగిన కృషిపై కమీషనర్ నివేదిక

న్యూఢిల్లీ, డిసెం.10

నిమ్నజాతులు, ట్రైబ్స్ తదితర వెనుకబడిన తరగతులకు సంబంధించిన సంక్షేమ కృషిలో 1957-58లో చాల అభివృద్ధి కనబడినట్లు షెడ్యూలు కులాలు, ట్రైబ్స్ కమీషనర్ తన నివేదికలో పేర్కొన్నారు. ఈ నివేదిక ప్రతి నిన్న పార్లమెంటులో ఉంచబడింది.

నిమ్నజాతుల విద్య, ఆరోగ్య అభివృద్ధి విషయంలోనూ, సహకార కృషి యీ సంవత్సరం చాల పెరిగినట్లు ఆ నివేదికలో పేర్కొనబడింది.

కాశీ విశ్వవిద్యాలయ వ్యవహారం

రాజ్యసభలో ఆరోపణలు

న్యూఢిల్లీ, డిసెంబరు 10

రాజ్యసభ నిన్న కాశీ హిందూవిశ్వవిద్యాలయం మూసీవేత వలన ఏర్పడిన పరిస్థితిపై మూడున్నర గంటల పాటు చర్చ జరిపినప్పుడు ఆరోపణలు ప్రత్యారోపణలు చేయబడినవి అయితే కొత్త అంశాలేవీ సభ్యులు పేర్కొనలేదు.

బెనారస్ వెళ్ళి విద్యార్థుల్ని కలసి వారిని శాంతపరచవలసిందిగా చాలా మంది సభ్యులు ప్రధానినెహ్రూకు విజ్ఞప్తి చేశారు.

విశ్వ విద్యాలయకౌన్సిల్ గైకొన్న ప్రతిచర్యనూ తాను సమర్థించాననీ అందులో వెనుకడుగువేసేది లేదనీ విద్యామంత్రి డా॥ శ్రీమాలిఅన్నారు. విశ్వవిద్యాలయంలోని మరో మూడు కళాశాలలు కొద్దిరోజులలో తెరవబడుతాయన్నారు

సరిహద్దు సంఘటనలు చిన్న స్కేలులో దురాక్రమణే

పాకిస్తాన్ వైఖరిపై నెహ్రూవ్యాఖ్య

న్యూఢిల్లీ, డిసెంబర్ 10

ప్రధాని నెహ్రూ నేడు విలేఖరులగోష్ఠిలోముచ్చటిస్తూతూర్పు పాక్కన ఇండో - పాకిస్తాన్ సరిహద్దు సంఘటనలుకొన్ని "చిన్న స్కేలులో" పాకిస్తాన్ దురాక్రమణ క్రిందికే వస్తాయని అన్నారు. వీటి ఆశయమేమిటో తానుచెప్పలేనన్నారు. బహుశా బలప్రదర్శనం కావచ్చు.

నెహ్రూ - నూన్ ఒప్పందాన్ని సమర్థిస్తూ ఆ విధంగా సరిహద్దుల్ని మార్చడంవలన పాకిస్తాన్‌కు కూచ్ బిహార్‌లో 11,000 ఎకరాలు, యితర చోట్ల కొన్ని చదరపు మైళ్ళు వచ్చినా యితరచోట్ల ఇండియాకే భూమి లాభిస్తుందన్నా.

విద్యుదయస్కాంత ప్రభావంతోరాళ్ళవిచ్ఛిత్తి

మాస్కో, డిసెం 10

బొగ్గు, రాయి మొదలైన కఠిన పదార్థాలను పగుల గొట్టడానికి సోవియటు విజ్ఞాన శాస్త్రవేత్తలు ఒకకొత్త పద్ధతిని రూపొందించారు.

ఎలాంటి కఠినమైన రాయినయినా సరే హై-ఫ్రీక్వెన్సీగల విద్యుదయస్కాంతపు కంపన ప్రభావంతో ఇట్టే పగులగొట్టి వేయవచ్చును. పెద్ద పెద్ద రాళ్ళు. బొగ్గు తదితర ముడిసరుకులను యీ పద్ధతి ద్వారా నిమిషమాత్రంలో తుత్తునియలుగా చింపవచ్చును.

రాయి యెంత కఠినమైనదైతే ఈ పద్ధతిద్వారా అంత సులభంగా విచ్ఛిన్నమై పోతుందని సోవియట్ విజ్ఞాన శాస్త్రవేత్తలు తమ పరిశోధనల ఫలితంగా కనిపెట్టారు.

విద్యుదయ స్కాంతపు కంపన ప్రాతిపదికమీద నిర్మింపబడిన ఒక సోవియటు యంత్రం సొరంగాలను తోడడం పనిలో మానవుల ఒక దళం ఒక నెలలో చేయగల దానిని ఒక్క రోజులో ముగించి వేస్తుంది

తిండిగింజల టోకు వ్యాపారం

ప్రభుత్వ నిర్వహణ జయప్రదం కాదని శ్రీ జాలయ్య భావం

గుంటూరు, డిసెం 10

ప్రభుత్వంవారు బియ్యం అమ్మకాన్ని చేబట్టబూనే విషయంలో అవలంబించనున్న విధానం జయప్రదం కాదని గుంటూరు పట్టణ రైస్‌మిల్లర్ల సంఘ అధ్యక్షుడు శ్రీ తెల్లాకుల జాలయ్య (ఎ-ఎల్-ఏ) మా విలేఖరితో మాట్లాడుతూ అన్నారు

తమ అభిప్రాయాన్ని వివరిస్తూ వారు ఇలా అన్నారు:

పెడితే పూర్తిగా కంట్రోలుపెట్టాలి. అలా గాకుండా ముతక రకాలకు సీలింగ్ రేట్లుపెట్టి, సన్నరకాలకు సీలింగ్ రేట్లు పెట్టకుండాఉంటే, ఆ రకమైన విధానం ఎప్పుడూ జయప్రదం కానేరదు సన్నరకం ముతకరకం అని వేర్వేరుగా రెండు రకాలను నిర్ణయించి, వెనుకటి కంట్రోలురోజులలో వలె రెండు రేట్లు ఉండాలిగాని మరో విధంగా ఉండరాదు రెండు రకాల ధరలు లేకపోతే సన్నరకాలనుగూడా ముతక రకాల క్రిందనే రైతులుఅమ్ముకోవలసి వస్తుంది. అలాంటి సమయంలో వర్తకం తారుమారగుతుందని నా భావం. (స్వ-వి)

ఒరిస్సాలో కాంగ్రెసు ప్రభుత్వం

సప్లిమెంటరీ డిమాండ్లపై గెలుపు

భువనేశ్వర్, డిసెం 10

1958-59 సప్లిమెంటరీ డిమాండ్లపై ఒరిస్సా శాసనసభలో ప్రతిపక్షం ఒక కోతతీర్మానంపై ఓట్లలెక్కింపును కోరగా నాలుగుఓట్ల మెజారిటీతో కాంగ్రెసు ప్రభుత్వం గెలిచింది.

కోత ప్రతిపాదనకు వ్యతిరేకంగా 68, అనుకూలంగా 64 ఓట్లు వచ్చినవి.

మంచి అవకాశము!

త్వరపడి వినియోగించుకోండి!!

గొప్పతగ్గింపుధరలఅమ్మకం!!!

11-12-58 నుండి 31-12-58 వరకు

తగ్గింపు 6¼ శతి నుండి 37½ శతి వరకు

కంచి, బనారసు, బెంగుళూరు, మైసూరు, కతాన్, షిఫాన్, నైలాన్ చీరెలు.

మరియు

అన్ని రకముల ఆర్ట్ సిల్క్ చీరెలు. రవికలు, కణుములపైన మాత్రమే.

బి. వెంకయ్య

(బెజుగం వెంకయ్య)

కింగ్స్‌వే, సికింద్రాబాద్. ఫోన్: 6648.

LAXMI & Co.

చలికాలమునకు మరియు క్రిస్మస్ పండుగకు

స్వెట్టర్లు, మఫ్లర్స్ మరియు సనిబిడ్డల అల్లిక దుస్తులు, మనిలా షర్టులు, పేంట్స్, ఫ్రాక్స్ మరియు మేజోళ్లు

RAM DRESSES

రామ్ డ్రెసెస్

A A.

సుల్తాన్‌బజార్, హైదరాబాద్.

యునైటెడ్ స్టేట్సులోని భారతరాయబారి

ఐసెన్‌హోవర్‌కు అధికార పత్రాల సమర్పణ

వాషింగ్టన్, డిసెం 9

యునైటెడ్ స్టేట్స్‌కు కొత్తగా నియమింపబడిన భారత రాయబారి ఎమ్. సి. ఛాగ్లా నిన్న మధ్యాహ్నం వైట్ హౌస్‌లో యు.ఎస్. అధ్యక్షులు ఐసెన్ హోవర్‌ను కలుసుకొని తమ అధికారపత్రాలను సమర్పించారు. వీరి సమావేశం పది నిముషాలపాటు గడచినది. శ్రీ ఛాగ్లా ఈసమావేశానంతరం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ భారతదేశం ప్రజాస్వామిక పద్ధతులలో తన ఆర్థిక సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నదని యునైటెడ్ స్టేట్సు భారతదేశపు యీ కృషి ఫలించాలని ఆశాంక్షిస్తున్నదని తోడ్పడు చున్నదని వివరించారు.

నగరాభివృద్ధిపనులు

మునిసిపల్ వర్క్సుకమిటీచే వివిధ మొత్తాల కేటాయింపు

హైదరాబాద్, డిసెం 9

అంబర్‌పేట దబీర్‌పూరా సిద్దిఅంబర్ బజార్ బేగం బజారు మంగల్ హాట్ జుమ్మేరాత్ బజారు గుల్జార్ హౌజ్, పేట్లాబురుజు, జూబ్లీహిల్స్ ప్రాంతములోరోడ్లనిర్మాణం మరియు మరమ్మతులకుగానుమున్సిపల్ వర్క్సు కమెటి రు- 69318 మంజూరు చేసినది.

ఇంకా ఈ కమిటీ అంబర్ పేట గోల్కొండ పేట్లా బురుజ్ దూద్ బావ్‌లీ ప్రాంతములందు మురికికాలువల నిర్మాణానికి రు- 66వేల మంజూరు చేసినది అప్జల్ గంజ్ ఖాజీపురా గోల్కొండలందు పార్కుల నిర్మాణానికి రు- 18445 ప్రత్యేకింపబడినవి- అప్జల్ గంజ్ ఖుత్బీ గూడా దర్గా యూసుఫ్‌గూడ్ నియోజకవర్గాలలో మూత్రశాలలు పాయఖానాల నిర్మాణానికి రు- 18496 మంజూరు చేయబడినవి- సిద్దిఅంబర్ బజార్ ఖుత్బీగూడాలలో వీధిలైట్ల వేయుటకు రు- 4855 మంజూరు చేయబడినవి-

---

ఖరీఫ్‌పంట పరిస్థితి

కొత్తఢిల్లీ, డిసెం 9

ఈ తడవ ఖరీఫ్‌పంట బాగా పండినట్లు వివిధ రాష్ట్రాల నుండి సమాచారం అందినదని ప్రస్తుతం అమలులోగల ఒప్పందాలననుసరించి దిగుమతి చేసుకొనే బియ్యం మినహా మనం ప్రత్యేకించి ఎక్కువ బియ్యాన్ని దిగుమతి చేసుకొనే అవసరంలేదని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి ఎ- పి- జైన్ తెలిపారు-

నేడు లోకసభలో ప్రశ్నోత్తరాలు సుపేకర్ ఈవడు ఖరీఫ్‌పంట ఎలా ఉన్నది ప్రభుత్వానికి ఏమయినా వర్తమానం అందినదా? అని ప్రశ్నించారు దానిపై ఆహారమంత్రి అజిత్ ప్రసాద్ జైన్ పైవిధంగాసమాధానమిచ్చారు.

ఆహార వ్యవసాయశాఖ డిప్యూటి మంత్రి ఎ- ఎమ్- థామస్ మరొక సభ్యుడు వేసిన ప్రశ్నకు జవాబిస్తూ రబ్బీపంట గూర్చి ఇప్పుడే అంచనాల వేయడం తగనిపనిఅని అన్నారు-

.....

సిర్‌పూర్ వర్కర్స్ టూల్‌డౌన్ సమ్మె

ఈనెల 18 నుండి జరుపనిర్ణయం

సిర్‌పూర్, డిసెం 9

ఈమధ్య జరిగిన సిర్‌పూర్ పేపరు మిల్స్ వర్కర్సు యూనియన్ మర్ యు సిర్ సిల్కు వర్కర్సు యూనియన్ సర్వసభ్య సమావేశంలో ఈనెల 18 నుండి టూల్‌డౌన్ సమ్మెను జరుపాలని నిర్ణయింపబడినది.

ఉస్మానియా యూనివర్సిటీ యూనిట్ నేషనల్ యూనియన్ ఆఫ్ స్టూడెంట్స్ ఎన్నికలు మహిళా కళాశాలలో ఈనెల 18వ తేదీ సాయంత్రం 4 నుండి 5.30 గంటలలోగా జరుగుతవి.

16 వ సంయుక్త వారము

ఆర్ ఆర్. పిక్చర్సువారి

కార్తవరాయనికథ

దైవకృపతో... రామన్న

తా: ఎన్. టి రామారావు, సావిత్రి రమణారెడ్డి, గిరిజ, కన్నాంబ

రీగల్

హైద్రాబాద్.

సెలక్టు

బొల్లారం

[కళ్యాణకఫిల్మ్స్ విడుదల]

(Trupix)

విళంబి సం॥ మార్గశి॥ శు॥ పాడ్యమి
తా॥ 9.0 శ్వేష
ఉ 7-15 మూల: తె 6.15
ప వ 2-35 మొ: 4-3 వరకు
(శాలివాహన శకము: 20-9-1880)
1958 డిసెంబర్ 11 గురువారము.

నేటి యుగ ధర్మాన్ని గుర్తించాలి

"ఏదయినా ఒక ధర్మం సఫలం కావాలంటే అది ఆచరణ రూపంధరించాలి. ఒకరోగిని కాపాడదలచుకుంటే సమయముండగనే చికిత్స చేయించాలి. అపుడే అతడు రక్షించబడగలడు. సకాలంలో చల్లిన విత్తనాలే మంచి పంటను ప్రసాదించగలవు."

- - వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 డిసెంబర్ 11

గురువారము

ఆంధ్రప్రభుత్వము- ఆర్డినెన్సులు

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రభుత్వము ఆర్డినెన్సులను జారిచేయుచున్న విధానముమీద తీవ్ర విమర్శలు చెలరేగినవి. ఈ ప్రసంగాలను పఠించునప్పుడు ఇంచుమించుగా అన్ని పక్షాల సభ్యులుగూడ యీ విషయమై ఒకే విధమైన అభిప్రాయాలను ప్రకటించి యున్నారని వెల్లడి యగుచున్నది ఈ సందర్భములో ప్రభుత్వము అవలంబించిన విధానము సమంజసముగాలేదనితోచుచున్నది. ఈవిధానములోతొందరపాటు స్పష్టముగా కనుపించుచున్నది. అంతేగాదు, తమకు శాసనసభలోగల అత్యధిక సంఖ్యబలన ప్రభుత్వము, పార్లమెంటరీ వ్యవహారాలలో చూపవలసినశ్రద్ధ చూపుటలేదనియు, నియమాలను అనుసరించుటలో సక్రమముగా వ్యవహరించుట లేదనియు, శాసనసభలోజరిగిన చర్చవలన ప్రజలలో తీవ్రఅసంతృప్తి చెలరేగినచో ఆశ్చర్య పడవలసిన అవసరము లేదు.

ఆర్డినెన్సులు అత్యవసరసమస్యలకుమాత్రమే సంబంధించియుండవలెను. చీటికి, మాటికి ప్రతిచిన్న విషయానికి ఆర్డినెన్సుల ఆయుధాలను ఉపయోగించుట వివేకము కాజాలదు. ప్రభుత్వము యీ విషయమై ఎందుకు ఇటువంటి విధానము అవలంబించినదో తోచుటలేదు. ప్రభుత్వము జారీచేసిన ఆర్డినెన్సులను పరిశీలించినప్పుడు యీ ఆర్డినెన్సులు అసాధారణ పరిస్థితికి మరియు సమస్యలకు సంబంధించినవి యేమాత్రముకావనిస్పష్టముగా తెలియుచున్నది. తూనికలు, కొలతలు మొదలైన సమస్యలను గూర్చి ఆర్డినెన్సులు జారీ చేయు పద్ధతి సమర్థనీయము కాజాలదు.

ఈ ఆర్డినెన్సులు జారీచేసిన విధానముకూడ సక్రమముగా లేదు. శాసనసభ వాయిదా వేసిన కొన్ని రోజులలోనే యీ ఆర్డినెన్సులలో కొన్ని జారీచేయబడినట్లు ఋజువగుచున్నది. ఇందుకు బదులుగా యీ ఆర్డినెన్సులను బిల్లుల రూపకముగా శాసనసభలోనే ప్రవేశపెట్టుటకు అవకాశము ఉండెను. కాని ప్రభుత్వము యీ అవకాశమును వినియోగించుకొనినట్లు కానరాదు. చిత్రమేమనగా, శాసనసభసమావేశానికి తేదీని నిర్ణయించి నోటీసు జారీచేసిన తరువాత కొన్ని రోజులలోనే యీ ఆర్డినెన్సులలో కొన్ని ప్రకటించబడినట్లు తెలియుచున్నది. ఈ విధముగా యీ ఆర్డినెన్సుల వ్యవహారము యేమాత్రమును సంతృప్తికరముగా లేదని స్పష్టమగుచున్నది.

ఈ ఆర్డినెన్సుల ప్రయోగ విధానమును గూర్చి శాసనసభలోని అన్ని పక్షాలవారు ప్రభుత్వమును గట్టిగా హెచ్చరించియున్నారు. శ్రీ కట్టూరిసుబ్బారావు, శ్రీ ఆర్. బి. రామకృష్ణంరాజుగార్ల వంటి అనుభవజ్ఞులు యీ విషయమై చేసిన ప్రసంగములు గమనించదగియున్నవి ఇంగ్లీషు ప్రభుత్వము కూడ ఆర్డినెన్సులను జారీచేయుటలో ఇటువంటి తొందరపాటు అక్రమాలు మరియు అవకతవకలు గావించలేదు. ఈ సందర్భమున ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకరుగారు తమ అభిప్రాయమును ప్రకటించుచు, సభ్యులు ప్రకటించిన అసంతృప్తిని ప్రభుత్వము గమనించవలెననియు, సభను వాయిదా వేయు అధికారమును ప్రభుత్వము అత్యవసర పరిస్థితులలోగాని ఉపయోగించుకొనరాదనియు, సభ వాయిదాపడిన తరువాత జారియైన ఆర్డినెన్సుల నన్నింటిని తిరిగి సభ ప్రారంభమైన ప్రథమ దినమున సభముందు పెట్టవలెననియు ఉద్ఘాటించినారు. ప్రభుత్వపక్షాన ఒక మంత్రిగారు సమాధానము తెలుపుచు ఇచ్చిన కారణములు యేమాత్రము సంతృప్తికరముగా లేవు. మనదేశములో పార్లమెంటరీ ప్రజాస్వామికానికి ఇది శైశవదశ. ఈ శైశవదశలో మంచి సాంప్రదాయాలను రూపొందించవలెను. లేకపోయినచో పార్లమెంటరీ ప్రజాస్వామ్యము సక్రమముగా వర్ధిల్లజాలదు. పార్లమెంటరీ ప్రజాస్వామిక పద్ధతికి గొడ్డలిపెట్టు కాగల సాంప్రదాయాలను మనము త్యజించవలెను.

నరసన్నపేట వరద బాధితులు

తగు సహాయానికై శ్రీ సిమ్మా జగన్నాథం అభ్యర్థన

హైద్రాబాద్, డిసెం 10

శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం శాసనసభ్యుడు శ్రీ సిమ్మా జగన్నాథం రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావును కలసి నరసన్నపేట తాలూకాలో వరదబాధిత ప్రాంతాలలో భూమి శిస్తు, ఋణాల సేకరణను వాయిదావేయాలనీ, రైతులకు యితర సౌకర్యాల్ని కలిగించాలనీ కోరుతూ ఒక మెమోరాండంను సమర్పించారు.

అక్కడ వరదబాధితుల సహాయార్థం కొన్ని పనులు చురుగ్గా అమలు జరుగుతున్నవనీ, కేంద్రం కొంత మొత్తాన్ని కేటాయించినదనీ రెవిన్యూ మంత్రి చెప్పినట్లు తెలుస్తున్నది. శ్రీకాకుళం కలక్టర్‌ను వెంటనే ఒక నివేదికను సమర్పించుమనికోరి దానిపై తగుచర్యను తీసుకొంటామని మంత్రి శ్రీ జగన్నాథంకు హామీయిచ్చారట. (ఎ-ఎన్-ఎస్)

కామన్వెల్తులో పాకిస్తాన్ పరిణామాలు పెద్దమార్పే

ప్రజాస్వామ్యంలో విశ్వాసంగలవారు ఆందోళన చెందకపోవడం విచారకరమని నెహ్రూ

న్యూఢిల్లీ, డిసెం 10

ప్రధాని నెహ్రూ నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో ప్రశ్నలకు జవాబిస్తూ ప్రజాస్వామ్యం పార్లమెంటరీ ప్రభుత్వ విధానాలకు విరుద్ధంగా యిటీవల సంభవించిన సంఘటనలు ప్రజాస్వామ్యంలో నమ్మకం గలవారికిఆందోళనకల్గించినవనీ,అయితే వారు ఆందోళనను వ్యక్తపరచడానికి బదులు, ఆ మార్పుల్ని ఆహ్వానించడం విచారకరమనీ అన్నారు.

తమకు ఎట్టి ప్రభుత్వ వ్యవస్థగావాలోనిర్ణయించుకోవలసిందిఆయా దేశాలే అయినా స్నేహ ధోరణితో పరిణామైన పద్ధతిని ప్రోత్సహించాలనే భావంతోనే వాఖ్యానిస్తున్నామన్నారు.

ఇండియాలోని బ్రిటిష్ హైకమీషనర్ వ్యాఖ్యను ప్రస్తావించి నెహ్రూ యిలా అన్నారు: "మిలటరీ నియంతృత్వంతోసహా అన్ని వ్యవస్థలతోనూ సహజీవనంలో మనకు నమ్మకం ఉంది అయితే యీ ప్రశ్న విస్తృతమైనది, ఇటీవల పార్లమెంటరీ ప్రభుత్వ వ్యవస్థకు వ్యతిరేకమైన పరిణామాలు సంభవించినవి. ప్రజాస్వామ్యంలో నమ్మకం ఉన్న వారికిది ఆందోళనను కల్గిస్తుంది. కాని వారు అలా ఆందోళన చెందకపోగా ఆ పరిణామాలను ప్రోత్సహించడం విచిత్రంగా ఉంది.

పాకిస్తాన్‌లోవలె పార్లమెంటరీ ప్రభుత్వం మారిపోవడం కామన్వెల్తుకు సంబంధించినంత వరకూ పెద్ద మార్పే నని ప్రధాని అన్నారు.

దేశ రక్షణ

విదేశీ సంస్థలతో రక్షణశాఖకంట్రాక్టుల్ని సమర్థిస్తూ పబ్లిక్. ప్రయివేటు రంగాలమధ్య ఆరోగ్యకరమైన పోటీకి యివి దోహదం చేసినవన్నారు.

.....

విజయవాడ రిక్షావారి సమ్మె ప్రతిపాదన

శాసనమండలిలో

వాయిదాతీర్మానం త్రోసివేత

హైద్రాబాద్, డిసెం 10

డిసెంబర్ 15 నుండి విజయవాడ రిక్షాలవారు సమ్మె చేస్తున్నందువలన ఏర్పడిన పరిస్థితిని చర్చించాలంటూ శ్రీ గుట్టారాజారావు [సోషలిస్టు] నోటీసు యిచ్చిన వాయిదా తీర్మానానికి నేడుశాసనమండలిలో అధ్యక్షుడు పద్మభూషణ శ్రీ మాడపాటి హనుమంతరావు అనుమతి నిరాకరించారు-

[రిక్షాల యజమానులకు తాము చెల్లించే అద్దెభాగీలను తగ్గించాలనీ, రిక్షాలో ఇద్దరు ప్రయాణీకుల్ని ఎక్కించుకోడానికి అనుమతించాలనీ, రిక్షా డ్రైవర్లకు స్వేచ్ఛగా లైసెన్సు లివ్వాలనీ అభ్యర్థిస్తూ 1800మంది రిక్షావారు సమ్మెకు పూనుకొంటున్నారు.

ఇండియాలో ఘానాప్రధాని పర్యటన

డిసెంబరు 20 నుండి పక్షంరోజులు

ఆగ్రా, డిసెం 10

భారతదేశంలో ఒక పక్షం రోజుల పాటు పర్యటించే నిమిత్తం డిసెంబరు 2 వ తేదీన బయలుదేరడానికి ఘానా ప్రధాని డా॥ న్క్రుమా నిర్ణయించినట్లు యిక్కడ ప్రకటించబడింది.

ముందు అనుకొన్నట్లు సిలోన్, పాకిస్తాన్‌లకు వెళ్ళక డా॥ న్క్రుమా భారతదేశ పర్యటనతోనే సరిపెట్టుకొంటారట.

డా॥ న్క్రుమాతో బాటు ఘానాలోని భారత హైకమీషనర్ శ్రీ వి- కె- కపూర్‌కూడా భారతదేశానికి బయలుదేరుతారు డా॥ న్క్రుమా క్రిస్టమస్ పండుగను ప్రధాని నెహ్రూతో గడుపుతారు.

ఈయేడు అపూర్వంగా జనపనార ఉత్పత్తి

న్యూఢిల్లీ, డిసెం 10

దేశ విభజనానంతరం ఇండియాలో ఈవడు పండినంతగా జనపనార మును పెప్పుడూ పండలేదు. ఈవటి ఉత్పత్తి 52 లక్షల బేళ్ళవరకు ఉండవచ్చునని అనుకుంటున్నారు. నిరుడు ఉత్పత్తి అయిన 41 లక్షల బేళ్ళతో పోల్చి చూస్తే ఇది చాలా ఎక్కువ.

ద్వితీయ ప్రణాళికలో జనపనార ఉత్పత్తి లక్ష్యం 55 లక్షల బేళ్ళుగా నిర్ణయించబడింది. అంటే ఈవటి ఉత్పత్తికన్నా అది సుమారు 3 లక్షల బేళ్ళు అధికం.

తృతీయ ప్రణాళికలో సాంఘిక సంక్షేమం

న్యూఢిల్లీ, డిసెం 10

కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ 23వ సమావేశం ఇటీవల న్యూఢిల్లీలో జరిగింది. ఈ సంస్థ ఆధ్వర్యం క్రింద సాగుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు సాధించిన ప్రగతిని ఆ సమావేశం పరిశీలించింది. ఈ సంస్థ అధ్యక్షురాలు, శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖు యీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలానికి సాంఘిక సంక్షేమ పథకాలను తయారుచేసే విషయాన్నిగురించి యీ సమావేశం ముఖ్యంగా పరిశీలించింది. ఈ పథకాలు మహిళా, శిశు సంక్షేమానికి సంబంధించినవి. మహిళలకూ, బాలలకూ, వికలాంగులకూ సమగ్రంగా సంక్షేమ కార్యక్రమాలను రూపొందించేందుకుగాను కేంద్ర విద్యామంత్రిత్వశాఖ, సమాజాభివృద్ధి మంత్రిత్వశాఖ, ప్రణాళికా సమితి, కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థల ప్రతినిధులలోను, రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధులలోనూ ఒక కమిటీని నియమించాలని ప్రణాళికా సమితిని కోరాలని యీ సమావేశం నిర్ణయించింది.

సంక్షేమ విస్తరణ కార్యక్రమాల భవిష్యత్తును గురించీ, స్వతంత్ర మహిళామండలులను యేర్పాటుచేసే విషయాన్ని గురించికూడా చర్చలు సాగాయి-

ఈ సంస్థ ప్రారంభించిన శిక్షణానంతర సంస్కరణ కార్యక్రమాలను గురించి ఆ తరువాత చర్చలు జరిగాయి. వీటిని రాష్ట్రప్రభుత్వాల సహకారంతో దేశీయాంగ మంత్రిత్వశాఖ నిర్వహిస్తోంది. ఈపథకం క్రింద సాగిన పురోగతి నిరుత్సాహకరంగా వుందని వారు అభిప్రాయం వెలిబుచ్చారు.

రాష్ట్రప్రభుత్వాలకు తాము చేసే సూచనలు తు.చ. తప్పకుండా అమలు జరిగేటట్లు ఆదేశించవలసిందని దేశీయాంగ మంత్రిత్వశాఖను కోరాలని యీ సంస్థ నిర్ణయించింది. మాండలిక సమితి సమావేశాలలో యీ విషయాలను చర్చకు తీసుకురావాలని దేశీయాంగమంత్రిని కోరాలని కూడా యీ సమావేశం నిర్ణయించింది.

కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక మంత్రిత్వశాఖ, దాని అనుబంధ సంస్థల సహకారంతో సాగుతూన్న ఆర్థిక కార్యక్రమం సాధించిన అభ్యుదయం సంతృప్తికరంగా వుందని యీ సంస్థ అభిప్రాయం వ్యక్తపరిచింది.

రష్యాకు శక్తివంతమైన బాలిస్టిక్ మిసిల్ ఉంది

అమెరికా సెనేటర్‌కు యిచ్చిన యింటర్వ్యూలో కృశ్చేవ్ వెల్లడి

వాషింగ్టన్, డిసెంబర్ 10

సోవియట్ ప్రధాని కృశ్చేవ్ అమెరికా సెనేటర్ హుబర్టు హంఫ్రీకి యిచ్చిన 8 గంటల యింటర్వ్యూలో 8,000 మైళ్ళ దూరంలో బాంబు విసరికాగల బలమైన బాలిస్టిక్ మిసిల్ రష్యాకు గలదని చెప్పినట్లు తెలుస్తున్నది.

గతవారం క్రెమ్లిన్‌లో జరిగిన యీ యింటర్వ్యూలో కృశ్చేవ్ చెప్పిన యీ రహస్యాన్ని నెటి ఉదయం సెనేటర్ హంఫ్రీ ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌కు తెలియ జేశారట.

రష్యా చిన్న ఐదు మేగాటన్నుల అణుబాంబును రూపొందించినదని కూడ కృశ్చేవ్ చెప్పారట.

సమితి సభ్యత్వానికై గినీ దరఖాస్తు

భద్రతామండలి ఆమోదం

న్యూయార్కు, డిసెం 10

ఐక్యరాజ్యసమితి భద్రతామండలి నిన్న సమితి సభ్యత్వానికి కొత్తగా స్వాతంత్ర్యాన్ని పొందిన గినీ పెట్టుకొన్న దరఖాస్తును ఆమోదించినది. అంటే యిక జనరల్ అసెంబ్లీలో గినీకి సభ్యత్వం తప్పక లభిస్తుందన్న మాట-

గినీగాక, పశ్చిమ ఆఫ్రికా కూడా సమితి సభ్యత్వానికి దరఖాస్తుపెట్టినది. దక్షిణకొరియా, వియత్నాంల దరఖాస్తుల్ని ఎజండాలో చేర్చరాదనీ సోవియట్ ప్రతినిధి సొబోలోవ్ నిన్న జరిగిన భద్రతామండలి సమావేశంలో అభ్యంతరం తెలిపారు. వియత్నాం దరఖాస్తును సోవియట్ యూనియన్ వీటో చేసింది.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

తిండి గింజల ధరలు తగ్గినవి

కొత్తపంట మార్కెట్‌కు రావడంతో మరింత తగ్గగలవని శ్రీ తిమ్మారెడ్డి

[మా అసెంబ్లీ విలేఖరి]

హైదరాబాద్, డిసెం 10

తిండిగింజల ధరలు యిప్పుడు తగ్గినవనీ, కొత్త పంట మార్కెటుకు రాగానే ధరలు యింకా తగ్గుతాయనీ, అందువలన తిండిగింజల అమ్మకానికి సరసధరపాపుల్ని తెరవాల్సిన అవసరంలేదని వ్యవసాయమంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో శ్రీ జి. ఎల్లమందారెడ్డి [కమ్యూ] ప్రశ్నకు జవాబిస్తూ అన్నారు.

నెల్లూరు సన్న బియ్యం దక్షిణ దేశంలో నెల్లూ ప్రఖ్యాతి గాంచినందున వాటి ధర ఎక్కువగా ఉన్నమాట నిజమేనని మరో ప్రశ్నకు జవాబిస్తూ ఆయనన్నారు.

బండిపట్టాల ధర

బండి పట్టాల జత కంట్రోలు ధర రు. 40 అయినా అని బ్లాక్ మార్కెటులో రు. 120 వరకూ అమ్మబడుతున్నట్లు తనకు తెలియవచ్చిందని మంత్రి మరోప్రశ్నకు జవాబిస్తూ అన్నారు- రైతులకు పట్టాలను సరఫరా చేయడానికి ప్రభుత్వంవద్ద కొత్త పథకం ఏదీలేదని శ్రీ ఎస్, ఖాశిరెడ్డి [కమ్యూ]కు మంత్రి చెప్పారు. గత సంవత్సరపు కోటాను, యీ ఏటి కోటాను వెంటనే సరఫరా చేయుమని కేంద్రాన్ని కోరగలమని సప్లిమెంటరీ ప్రశ్నలకు జవాబిస్తూ మంత్రి అన్నారు.

మైసూరులోని తెలుగు గ్రామాలు

రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావు ఒక ప్రశ్నకు జవాబిస్తూ మైసూరులో తెలుగు గ్రామాలు చాల ఉన్నవనీ, వాటిని రాబట్టడానికి అన్ని విధాల ప్రయత్నం జరుగుతున్నదనీ చెప్పారు.

శ్రీ ఎం. బాగారెడ్డి [కాం] ప్రశ్నకు జవాబిస్తూ గుల్బర్గా జిల్లా చించోలి తాలూకా కుంచారం సర్కిల్‌లో 80 శాతం ప్రజలు తెలుగువారనీ, కన్నడం మాట్లాడేవారు 1 శాతం కాగా మిగిలినవారు ఉర్దూ మాట్లాడేవారనీ రెవిన్యూమంత్రి అన్నారు కుంచారం గ్రామం నిజాం ఆంధ్రప్రదేశ్‌లో జేర్చే విషయమై మైసూరు ప్రభుత్వంతో రాయబారాలు జరుగుతున్నవన్నారు.

అయితే రాష్ట్రాల పునర్విభజనానంతరం వివిధ పరిపాలన సౌకర్యం పరిష్కారం విషయమై కొంత కాలం పాటు ప్రస్తుత పరిస్థితిని కొనసాగనివ్వాలని కేంద్రం చెబుతున్నదని శ్రీ కళా అన్నారు. ఈ సమస్య అవసరమైతే జోనల్ కౌన్సిల్‌లో పరిశీలించబడుతుందన్నారు.

శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు [కమ్యూ] ప్రశ్నకు జవాబిస్తూ ఆంధ్ర ప్రాంతంలో 29 ఎకరాలకు మించిన భూవసతిగలవారి సంఖ్య 1,98750 అనీ, కర్నూలు, అనంతపురంలో వారి సంఖ్య ఎక్కువనీ రెవిన్యూమంత్రి అన్నారు. అందులో జిల్లాలో 84 వేల మంది ఉన్నారు.

వ్యవసాయమంత్రి శ్రీ పాలా వెంకట సుబ్బయ్య [కాం] ప్రశ్నకు జవాబిస్తూ రాష్ట్రంలో రాబీ ఉత్పత్తి ఉద్యమ పథకాలకు రు- 9 కన్నర లక్షల ఖర్చు అంచనా వేయబడినదన్నారు.

శ్రీ మందపాటి నాగిరెడ్డి [కమ్యూ] ప్రశ్నకు జవాబిస్తూ పశువైద్యశాఖ ప్రస్తుత డైరెక్టర్‌కు సాంకేతిక పరిజ్ఞానం లేదనీ, త్వరలోనే సాంకేతిక నిపుణుని నియమించే ప్రయత్నం జరుగుతున్నదనీ మంత్రి అన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ - పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంట్

పనిపేరు:- కాళహస్తి ఎక్స్‌టెన్షన్ ట్రైనింగు సెంటర్‌కుగాను కొత్త భవనములు కట్టుట- కాళహస్తి, చిత్తూరుజిల్లా.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, కాళహస్తి డివిజను, కాళహస్తివారి ఆఫీసులో 30-12-1958 సాయంత్రం 4 గం॥ వరకు పైపనికి లంప్‌సం కంట్రాక్టు ఫారములో సీల్డు టెండర్లు తీసుకొనబడును.

టెండరు ఫారముల దరఖాస్తుకు ఆఖరు తేది 24-12-58.
టెండరు ఫారముల ఖరీదు రు. 10.20 వాపసు ఇవ్వబడదు.
టెండరు ధరావతు రుసుము రు. 4,200
అదనపు హామీ రుసుము రు. 4,200

సం. జె. రాజారావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, కాళహస్తి.

చిట్ టెండరు నోటీసు

ఈ దిగువ నుదహరించిన పనికి సీలువేసిన టెండర్లు శ్రీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, విశాఖపట్నం డివిజను మహారాణిపేట విశాఖపట్నంవారిచే వారి కార్యాలయమందు ది 30-12-58 సాయంకాలం 4 గంటలవరకు తీసుకొనబడును. షెడ్యూల్సు ఖరీదు యెట్టి పరిస్థితులలోనూ వాపసు చేయబడదు.

పనిపేరు :- విశాఖపట్నంలో కింగ్ జార్జి హాస్పటల్ ఆవరణలో బయట వుండి చికిత్సపొందు రోగులకు (అవుట్ పేషంట్స్ డిపార్టుమెంటు) మూడంతస్థుల భవనం నిర్మించుటకు.

ధరావత్తు సొమ్ము :- రు. 980
షెడ్యూల్సు ఖరీదు :- రు. 10.20
షెడ్యూల్సు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, విశాఖపట్నం డివిజను, విశాఖపట్నంలో దొరుకు తేది 15-12-58

ఫారము కె 2.

ధవళేశ్వరం 29-11-58 } సం. సూపరింటెండింగ్ ఇంజనీరు, ధవళేశ్వరం సర్కిల్.

ఉషా కుట్టుమిషనులు

నగదు లేక వాయిదా పద్ధతులపై పొందవచ్చును.

నవీన ఆకర్షణీయ సులభమైన, కవాయిదాపద్ధతులో ప్రవేశపెట్టబడినవి.

తయారు చేయువారు : ది హైదరాబాద్ ఇంజనీరింగ్ వర్క్సు లిమిటెడ్- కలకత్తా.

డిస్ట్రిబ్యూటర్స్:-

నథూలాల్ జీ

గన్‌ఫౌండ్రి హైదరాబాద్, (A. A.) ఫోన్: 5118.

రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్. ఫోన్: 6416

మహాత్మాగాంధి రోడ్, సికింద్రాబాద్.

14 వ మహత్తర సంయుక్త వారము

భార్య, భర్త, వారి పసిబాలుని యొక్క విచిత్రమైన గాథ.

అనుపమాచిత్రా వారి "తలాఖ్"

తారాగణం:- రాజేంద్రకుమార్, కామినీకాదమ్, రాధాకృష్ణన్, బాలనటుడు : అశ్విని.

దర్శకుడు: మహేష్ కౌషల్. సంగీతం: సి. రామ్‌చంద్ర

ప్యాలెస్ హైదరాబాద్. అజంతా సికింద్రాబాద్.

Trupix ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

---

10 వ సంయుక్త వారము.

చంద్రా ఫిలిమ్స్

"సోల్వా సాల్"

(వయోజనులకు మాత్రమే)

అశోక్ హైద్రాబాద్. మనోహర్ సికింద్రాబాద్.

హేమలీలా పిక్చర్స్ విడుదల.

విజయవంతమైన 8వ సంయుక్త వారము

బాసుచిత్రా మందిర్ వారి

సవేర

తా॥ అశోక్‌కుమార్, మీనాకుమారి, బిపిన్‌గుప్త.

రాయల్ హైద్రాబాద్. చిత్రా సికింద్రాబాదు.

(Trupix) శ్రీసినీ కార్పొరేషన్ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

అనుపమ వారి

అత్తా ఒకింటి కోడలే!

తారలు: జగ్గయ్య, రమణారెడ్డి, రమణమూర్తి, పెరుమాళ్లు, కుటుంబరావు, గిరిజ, సీత, సూర్యకాంతం.

రాహత్ మహల్ ముషీరాబాద్.

(Cima) పూర్ణా రిలీజ్.

నేడు.

ప్రతి రోజు సా॥ 2-30 గం॥ ప్రత్యేక మ్యాటినీ.

తెనాలి రామకృష్ణ

నటవర్గము: జమున, నాగేశ్వరరావు, ఎన్. టి. రామారావు, భానుమతి.

కమల్ టాకీస్ - హైద్రాబాదు.

తగ్గింపు రేట్ల పై

---

4 వ సంయుక్త వారము.

స్త్రీ భక్తి, త్యాగములచూపు అత్యుత్తమ చిత్రము.

దుర్గా ఫిలింస్ వారి

పతిభక్తి

తా॥ సావిత్రి, శివాజీగణేశన్, జెమినీగణేశన్, తంగవేలు, బాలయ్య, నాగయ్య, మాలతి,

దీపక్ హైద్రాబాద్. & రాజేశ్వర్ సికింద్రాబాద్.

మరియు

రాజరాజేశ్వరి - వరంగల్ - రమేష్ టాకీస్ - నిజామాబాద్. ప్రభాత్ టాకీస్ - ఖమ్మంమెట్.

నవయుగ విడుదల.

(Trupix)

రేపు సా॥ 2-30 నుండి గొప్ప విడుదల

జెమినీవారి

బాలనాగమ్మ

నటవర్గము:- కాంచనమాల, పుష్పవల్లి, కమలాకోట్నీస్, డా॥ గోవిందరాజులు, సుబ్బారావు.

మినర్వా - సికింద్రాబాద్.

(Cima) ఆటలు: 2-30, 6-9, 9-30 గం॥

నేటి రాత్రి నేటి రాత్రి

ప్రేక్షకులచే అత్యద్భుతముగా పొగడబడుచున్నది.

హోమి వాడియా వారి

జంబో

(హిందీలో పూర్తి పంచరంగుల చిత్రము)

తా॥ చిత్రా, ఆజాద్ (జంబో) కృష్ణకుమారి, అచలసహదేవ్, బి. యమ్. వ్యాస్, షేక్, పెడ్రో, (ది రెడ్ బొంబే)

ప్రభాత్ హైద్రాబాద్. & అలంకార్ సికింద్రాబాద్.

ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-15, మరియు 9-30 గం॥

ప్రతిరోజు 2 ఆటలు: 6-15, 9-30 గం॥

మొదటి 2 వారములు స్త్రీలకు ప్రత్యేక ఏర్పాట్లు లేవు!

కాంప్లిమెంటరీలు చెల్లవు.

హైద్రాబాద్ రాష్ట్రానికి హిందీ & తెలుగుచిత్రముల పూర్తి హక్కులు; చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల: సికింద్రాబాద్, విజయవాడ.

(Cima)

రేడియో

హైద్రాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

శుక్రవారం, డిసెంబర్ 12

ఉ॥ 6-30 సుప్రభాత్ (భ), 6-35 వార్తాక్రమవివరణ, 6-40 భక్తిరంజని, 7-00 తె. వా., 8-15 హిం-వా., 8-30 భజన్ (ఎ.భ), 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైద్రాబాద్ బి వలె, 1-00 స్త్రీ సంసార్ [హిందీ] 1-30 మీరా పన్నే 1-50 తె.వా., 2-10 ఉ-వా, 2-20 పాఠశాలలకు [ఉర్దూ], 2-50 తక్లా: నిలయవిద్యాంసుడు 3-00 హైద్రాబాద్ బి వలె, 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6 05 ప్రాంతీయవార్తలు 6-15 వినోద కార్యక్రమం (ఉర్దూ) 6-45 సుగంసంగీత్ [ఎ.భ], 7-00 తె. వా. 7-15 గాంధీ చర్చ [హిందీ] 7-30 హైదరాబాద్ బి వలె, 9-00 ఆం.వా, 9-15 ఉ-వా, 9-30 పటేల్ స్మారక ప్రసంగాలు 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె 7-00 తె-వా, 7-15 ఎమ్ సీతారామానుజాచారి 7-40 గాంధీ చర్చ 8-00 ఆం-వా, 8-15 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 వి.ఎస్. లక్ష్మీనారాయణన్ 1-00 ఎమ్. సీతారామానుజాచారి 1-30 హైద్రాబాద్ ఎ వలె 1-50 తె-వా, 2-00 వీణ: నిలయ విద్వాంసుడు 2-20 కర్ణాటక గాత్ర సంగీతము 2-50 హైద్రాబాద్ ఎ వలె, 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు (విజయవాడనుండి రిలే) 3-30 విరామ సంగీతం 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఐక్యత ప్రాముఖ్యము: అమెరికా వలస రాష్ట్రముల కలయిక ప్రసంగము, సంస్కృత పాఠము 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 కర్ణాటక సంగీతము 9-00 ఆం-వా, 9-15 దశాంశం, రూపకము 9-30 హైదరాబాద్ ఎ వలె 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార తరంగిణి 6-40 భక్తిరంజని 7-00 తె-వా, 7-15 ఎమ్. సీతారామానుజాచారి [హైదరాబాద్ నుండి రిలే] 7-40 గాంధీచర్చ [హైదరాబాద్ నుండి రిలే] 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 నందుల శ్రీరామమూర్తి 1-30 వాద్యసంగీత్ [ఎ భ], 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసారసమాప్తి.

3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 3-30 నందుల శ్రీరామమూర్తి 3-45 ఉన్నత పాఠశాలవిద్యార్థులకు [హైదరాబాద్ నుండి రిలే] 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-00 తె-వా 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 మన్నార్‌గుడి కె. సావిత్రి అమ్మాళ్: గోటువాద్యం [తిరుచ్చి నుండి రిలే] 9-00 ఆం-వా, 9-15 దశాంశం రూపకము [హైదరాబాద్ నుండి రిలే] 9-30 ఆంగ్లంలో ప్రసంగం 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

ఆధునిక కళాఖండాల జాతీయ మందిరం

కళాఖండాల కొనుగోలు సంఘం డిసెంబర్ 30వ తేదీన సమావేశం

న్యూఢిల్లీ, డిసెం 10

కొత్తగా పునర్నిర్మించిన ఆధునిక కళాఖండాల జాతీయ మందిరం తాలూకు కళాఖండాల కొనుగోలు సంఘం తొలి సమావేశం 1958 డిసెంబరు 30, 31 తేదీలలో న్యూఢిల్లీలోని జైపూరు భవనంలో జరుగుతుంది

వర్ణ చిత్రాలు, శిల్పకళాఖండాలు, రేఖా చిత్రాలు 1857వ సంవత్సరం తర్వాత కాలానికి సంబంధించినసాధారణ కళావస్తువులను ఖరీదు చేయడానికి పరిశీలించి ఎంచుకోడానికి ఈ సంఘం సమావేశమౌతున్నది.

కళాఖండాలను యివ్వదల్చినవారు కళాఖండాల పూర్తిజాబితాను, వారు ఆశించే ధరలను 1958 డిసెంబరు 24 నాటికి ఈ క్రింది చిరునామాకు పంపాలి. క్యూరేటరు, నేషనల్ గ్యాలరీ ఆఫ్ మాడెరన్ ఆర్టు, జైపూర్ హౌస్, న్యూఢిల్లీ

కళాఖండాలను అమ్మజూపేవారందరూ పై చిరునామాకు 1958 డిసెంబరు 27వ తేదీ లోగా పోస్టు ద్వారా వైనా పంపాలి లేక తమ ప్రతినిధి ద్వారాగాని స్వయంగాగాని పైసమావేశ స్థలానికి వాటిని వెంటతీసుకు రావాలి. ఆ విషయం ముందుగా తెలియచేయాలి అందుకయ్యే ఖర్చులు వారే భరించాలి

ప్రజా సోషలిస్టుపార్టీ అభ్యర్థి విజయం

అస్సాంశాసన సభకు జరిగిన ఉప ఎన్నికలో

గౌహతి డిసెం 10

అస్సాం శాసనసభకు తారాబారి నియోజక వర్గంనుండి జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీధానిరాం తాలూక్దార్‌ను ఓడించి ప్రజా సోషలిస్టు అభ్యర్థి శ్రీ తాజుద్దీన్ అహ్మద్ గెలుపొందారు.

శ్రీ అహ్మద్ ఎన్నిక చెల్లదని ఎన్నికల ట్రిబ్యూనల్ తీర్పు యిచ్చినందున ఈ ఉపఎన్నిక అవసరమైనది. క్రిందటి సారికూడ శ్రీ తాలూక్దార్ ఓడిపోయారు.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

సిద్దంబర్ బజార్, ఫోన్. నెం- 4890

హైద్రాబాదు, డిసెంబర్ 10

బంగారం	112-4-0
ఆర్నోక్ నీపులు	112-12-0
నవరసు	78-0-0
వెండి తు 100	191-8-0
చిల్లర తు 1 కి	1-14-0

డిశంబర్ 18 గురువారం నుండి గొప్ప విడుదల

CcilB de Mills'

THE TEN COMMAND MENTS

ది టెన్ కమాండ్‌మెంట్స్

పంచరంగుల చిత్రము (In Vistavision)

PLAZA - ప్లాజా

Secunderabad. సికింద్రాబాద్.

ఫోన్: 6555.

ప్రవేశరుసుము:- రు. 3/50 మరియు రు. 3/- లకు మాత్రము.

నేటినుండి ప్రతి రోజు ఉ॥ 11-0 గం॥ నుండి 1-0 గం॥ వరకు అడ్వాన్సు బుకింగ్.

రు. 3/50, 3/-, 1/80 & న. పై. 90/-

ఆదివారం ఉ॥ 10-0 గం॥ ప్రత్యేక ఆట.

రేపు సా॥ 3-30 నుండి విడుదల

ఎన్నడూ కనీవినీఎరుగనట్టి ఉత్కంఠతో నిండిన వినోద చిత్రము.

ఇంతకుముందెన్నడూ తెరనలంకరించని అసమాన కథావస్తువు.

అమియా చిత్రా వారి

డిటెక్టివ్

తా॥ ప్రదీప్‌కుమార్, మాలాసిన్హా, కె. ఎన్. సింగ్, దేశిఇరాని, ధుమల్ అండ్ జానీవాకర్

అద్భుత హాస్యము లతో నిండినది.

రాయల్ హైదరాబాదు లిబర్టి హైదరాబాదు మనోహర్ సికింద్రాబాదు

శ్రీ రామ్ పిక్చర్స్ విడుదల.

(Trupix)

హెర్క్యులిస్

నిజానికి సైకిల్‌కంటె ఎక్కువైనది...

అది జీవిత భాగస్వామి



ఒక హెర్క్యులిస్ సైకిల్ ఉంటే, అది కుటుంబ జీవితంలో సహజంగా ఇమిడిపోతుంది. చిన్నవాడు దానిమీద తన ప్రతాపం చూపుతుంటాడు. హెర్క్యులిస్ సైకిల్ ఇంట్లో ఉండడంవల్ల, తనకు కావలసినవన్నీ తెప్పించుకొనగలుగుతానని అమ్మకు తెలుసును. నాన్న ఉద్యోగ స్థలానికి ఇంటికీ రాకపోకలకు అయన కది ప్రధానమైన సాధనంగా ఉపకరిస్తుంది. జీవితంలో మనిషికి ఒక హెర్క్యులిస్ ఉపయోగపడినంతకాలం పనికివచ్చే ఇతర వస్తువులు బహు కొద్దిగా ఉంటవి.

శ్రేష్ఠమైన సైకిళ్ళను తయారుచేయటంలో దాదాపు 50 సంవత్సరాలు గడించిన అనుభవంతో టి. ఐ. సైకిల్స్ వారి ఆధునిక కర్మాగారంలో హెర్క్యులిస్ దృఢంగాను, నిర్దుష్టంగాను తయారుచేయబడింది. అది అందంగా ఉంటుంది. ఏమాత్రం శ్రమలేకుండా సాఫీగా సడుస్తుంది. అందువల్ల ఈ రోజుల్లో మీరు కొనగల సైకిళ్ళలో హెర్క్యులిస్ ప్రశస్తమైనది

మీ సైకిల్ మీకు పెట్టుబడి

హెర్క్యులిస్

మీ డబ్బుకు ఉత్తమమైన ప్రతిఫలం

తయారీ: టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు

TIC-310

మొదట

అమృతాంజనము వాడి చూడండి



అమృతాంజనం 9 లో 7 రకాల బాధలను పోగొట్టుతుంది. బాధ తగ్గిన తరువాత హాయిని కలిగిస్తుంది. బాధ కలిగించేచోట లోపలికి ఇంకి నొప్పిని లాగివేస్తుంది.

అమృతాంజన్ లిమిటెడ్
మద్రాసు-4

AL.58.3 TL

ప్రకటన

కరీంనగరం మరియు నిజామాబాద్ జిల్లా అభ్యర్థులనుండి వెటర్ నరీ కంపౌండర్ శిక్షణకుగాను దరఖాస్తులు యీ క్రింద చూపబడిన నిబంధనలకు అభ్యర్థులు 10 డిసెంబర్ 1958 వరకు డిస్ట్రిక్టు వెటర్ నరీ ఆఫీసర్ కరీంనగరం గారికి పంపుకోవచ్చును. ఈ శిక్షణం పశువుల దవాఖానా కరీంనగర్ లో జరుగగలదు

శిక్షణం కాలము 6 మాసములు. 1 వ జనవరి 1959 నుండి మొదలగును. సెలక్టుఅయిన అభ్యర్థులకు నెలకురు. 15 చొప్పున స్టయిఫండ్ యివ్వబడును.

—నిబంధనలు—

1. అభ్యర్థులు V ఫారమువరకు కనీసం చదివి యుండవలయును.
2. వయస్సు 18 సంవత్సరములనుండి 22 వరకు.
3. విద్యా మరియు వయస్సు సర్టిఫికెట్లు దరఖాస్తుతోసహా రిజిస్టర్డ్ పోస్టుద్వారా పంపవలయును.
4. దరఖాస్తులు అభ్యర్థుల స్వంతదస్తూరితో పంపవలయును.

యస్. జి. వెంకటరామయ్య,
డిస్ట్రిక్టు వెటర్ నరీ ఆఫీసర్, కరీంనగర్.

అన్నిరకముల
ఎలక్ట్రిక్ మోటార్లు
వివిధములైన హార్స్ పవర్లలో



చందూలాల్ టి. పారిఖ్
ప్రయివేట్ లిమిటెడ్.
సికింద్రాబాద్ — నిజామాబాద్ — వరంగల్.

మీరు ఎంత మిగిల్చిననూ ఫరవాలేదు!

మితవ్యయ డిపాజిట్ అకౌంట్

మీ నిల్వల అత్యధికము చేయుటకు సహాయపడును.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్.

ప్రధాన కార్యాలయము: హైదరాబాద్ - (ఆం.ప్ర.)

మీ భవనములు ఇప్పుడు పూర్తిచేయండి!



ఏ సి సి. సిమెంటు ఇప్పుడు ఎంత కావలసిననూ ఆంధ్రప్రదేశ్‌యందలి స్టాకిస్టులవద్ద కంట్రోల్ ధరలకే దొరుకుచున్నది.

మీకు కావలసినంత సిమెంటును దిగువ సూచింపబడిన హైద్రాబాద్, సికింద్రాబాద్‌లందున్న ఏ. ఏ సి సి స్టాకిస్టుల వద్దనుంచిగాని లేదా ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ, ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, 66-ఎ, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్‌నుంచి గాని మీరు తెప్పించుకోవచ్చును.

ది అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్
ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

సికింద్రాబాద్-హైద్రాబాద్‌లలోగల మా రిజిష్టర్డ్ స్టాకిస్టులు

పీర్ మహమ్మద్ అండ్ కం., 84, బర్లోస్ స్ట్రీట్ రోడ్, సికింద్రాబాద్ ఫోన్ : 6140
గ్రూప్ బజార్, హైద్రాబాద్
హబీబ్ అండ్ కం., పాన్ బజార్, సికింద్రాబాద్
సిద్దింబర్ బజార్, హైద్రాబాద్
అప్జల్ గంజ్, హైద్రాబాద్
శ్రీ. బి. శేషగిరి రావ్, గాంధీ మండి, సికింద్రాబాద్
సిద్దింబర్ బజార్, హైద్రాబాద్
శ్రీ. బి. మరిదేశ్వర్ రావ్, కింగ్స్‌వే, సికింద్రాబాద్
శంకర్ మేన్షన్, అప్జల్ గంజ్, హైద్రాబాద్
ఫోన్ : 6286 అండ్ 7271
శ్రీ. బి. పి. దేవర, 46-ఎ ఓల్డ్ బ్యాన్సర్ లైన్స్, సికింద్రాబాద్ - ఫోన్: 7375
అండ్ పిన్ లాడ్జ్, సైదాబాద్ రోడ్, హైద్రాబాద్ - ఫోన్ : 4612

ది సిమెంట్ ట్రేడింగ్ ఏజన్సీ, 15-1-181 పిల్ఖా కాంప్, హైద్రాబాద్ మార్కెట్ స్ట్రీట్, సికింద్రాబాద్
శ్రీ. బి. ఆర్. లక్ష్మయ్య 8070, హిస్సాంగంజ్ మార్కెట్, సికింద్రాబాద్
ది సిమెంట్ సేల్స్ కార్పొరేషన్, 4-1-918 ఆప్ జంగ్ రోడ్, హైద్రాబాద్ ఫోన్ : 5326
ది. ఇమాజీ అండ్ సన్స్, అప్ బజార్, గంజ్, హైద్రాబాద్ - ఫోన్: 4061
రాజీ గంజ్, సికింద్రాబాద్
శ్రీ. కె. మోహన్ రెడ్డి, దుర్గా భవన్, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్ - ఫోన్: 8544

మీ ముఖ్య సమస్యలనుగురించిన్ని మీకు ఇంకనూ కావలసిన ఇతర సాంకేతిక, సమాచారముల గురించిన్ని ఉచిత సంహాలు పొందుటకు "ది కాన్‌క్రీట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా 9, మౌంట్ రోడ్, మద్రాసు వ్రాయండి.

SISTA'S-CMI-288-TEL

జాతీయ ఐక్యతను చిత్రించే గ్రామీణ కార్యక్రమాలు

రేడియో ప్రసారంచేయాలని హైద్రాబాదు-విజయవాడ సలహా సంఘం సిఫార్సులు

మద్రాసు, డిసెంబరు 10

దేశ ఐక్యతను నిరూపించేటువంటివన్నీ, దేశాన్ని గురించి సమగ్రమైన జ్ఞానాన్ని సమకూర్చేటువంటివన్నీ కార్యక్రమాలను, "భారత దర్శన్" వంటి వాటిని గ్రామీణ కార్యక్రమ ప్రసార రంగంలో యింకా విరివిగా ప్రసారంచేయాలని ఆకాశవాణి హైదరాబాదు విజయవాడ కేంద్రాల సంయుక్త గ్రామీణ సలహా సంఘం వ్యక్తంచేసింది.

ఈ సంఘం డిసెంబరు 6 న ఆకాశవాణి విజయవాడ కేంద్రంలో సమావేశమైంది. గ్రామీణ కార్యక్రమాలు మొత్తంమీద ప్రశంసనీయంగానే ఉన్నాయని సంఘం అభిప్రాయపడింది మేలిరకం చిత్తనాలు. ఎరువులను గురించిన సమాచారాన్ని, తెగుళ్ళకు సంబంధించిన వార్తలను అడపాదడపా ప్రసారం చేయాలని సూచించింది. కార్యక్రమాలు శ్రోతలకు ముఖ్యంగా గ్రామీణ శ్రోతలకు ప్రణాళికా విజయాలను గురించి సవివరంగా తెలియజేస్తున్నాయనీ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై పారిశ్రామికీకరణవల్ల కలుగగల ప్రభావాన్ని గురించి గ్రామీణులకు తెలియజేయాలనీ సభ్యులు అభిప్రాయపడ్డారు. పంచవర్ష ప్రణాళికను గురించి జరుగుతున్న ప్రచారం సంతృప్తికరంగానే ఉన్నట్లు సంఘం అభిప్రాయపడింది.

అధికార వికేంద్రీకరణ దృష్ట్యా పంచాయతీలలో కొత్త బాధ్యతలను వహించవలసిన వారికి ఇతర దేశాలలోని వ్యవస్థలను గురించి తెలుపడం మంచిదని వారు తెలియజేశారు.

"ప్రణాళిక, మీరు" "మీ ప్రణాళికకు తోడ్పడండి" అనే రెండు కార్యక్రమాలు ప్రణాళికను గురించినవి ఇది వరకే ప్రసారం అవుతున్నాయి. "ప్రణాళిక, పంచాయతీలు" అనే పేరిట మరో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం మంచిదని సంఘం సూచించింది. ఈ కార్యక్రమంద్వారా శ్రోతలపై పడే కొత్త బాధ్యతలను వివరించాలి ఈ సందర్భంలో గ్రామీణుల హృదయాలకు హత్తుకొనే ఒకటి రెండు పాటలను బాగా ప్రచారంలోకి తేవడం అవసరం అని గూడా భావించబడింది

గ్రామీణ ప్రజలలో కుటుంబ నియంత్రణను ప్రచారం చేయడానికి ఇతోధికంగా కృషిజరగాలని సంఘం హెచ్చరించింది.

గ్రామీణ ప్రజలలో విద్యావ్యాప్తి, ప్రచారం సాగించడానికి. ప్రతిగ్రామంలోను కమ్యూనిటీ రేడియో సెట్లను నెలకొల్పే విషయం పరిశీలించవలసిందిగా సంఘం ప్రభుత్వంగా రాష్ట్రప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం స్టేషను డైరెక్టరు శ్రీ జి. వి. ఎస్. నాయర్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

సభ్యులు శ్రీమతి కె. రామసుబ్బమ్మ, శ్రీయుతులు ఎమ్. ఎస్. రాజలింగం, ఎస్. వి. డి. ప్రసాద్, శాఖాని వెంకటరత్నం, టి. హయగ్రీవాచార్య, పి వీరభద్రస్వామి సమావేశానికి హాజరైనారు. ఆంధ్రప్రదేశ్ ప్రచార శాఖ డైరెక్టర్ శ్రీ మాన్వి నరసింగరావు, ఫీల్డు పబ్లిసిటీ ఆఫీసరు శ్రీ ఎమ్. కె. సుందర్‌రావు, ఫీల్డుపబ్లిసిటీ ఆఫీసరు శ్రీ పి. వి. భయంకరాచార్య, ఫీల్డు పబ్లిసిటీ అధ్యక్షైజరు శ్రీ డి. కృష్ణరావు కూడా హాజరైనారు.

ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం గ్రామీణ కార్యక్రమనిర్మాత, విజయవాడ కేంద్రం గ్రామీణ బాలల కార్యక్రమాల అసిస్టెంటు ప్రొడ్యూసరు కూడా సమావేశంలో పాల్గొన్నారు.

విజయవాడ కేంద్రం అసిస్టెంటు స్టేషను డైరెక్టరు శ్రీ టి. శంకరన్ కార్యదర్శిగా వ్యవహరించారు.

ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు

ఆవశ్యకతపై ప్రధాన న్యాయమూర్తి వివరణ

కర్నూలు, డిసెం 10

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆరోగ్యకరమైన పోటీ అభివృద్ధికి ఆటలు, వ్యక్తిత్వ అభివృద్ధికి సాంస్కృతిక కార్యకలాపాల ఆవశ్యకతను గురించి నిన్న యిక్కడ ఆంధ్ర సర్కిల్ తంతి తపాలా శాఖ బదురోజుల ఆటల పోటీలు, సాంస్కృతిక ఉత్సవానికి అధ్యక్షత వహిస్తూ వివరించారు.

పదేండ్ల క్రితం పోలీసు రాజ్యంగా ఉండిన మనదేశం యిప్పుడు క్షేమరాజ్యంగా అభివృద్ధి చెందుతున్నదని ప్రధాన న్యాయమూర్తి శ్రీ చందారెడ్డి అన్నారు.

మన పాఠశాలలు, కళాశాలలలోని యువకులలో సంస్కృతి అభిరుచిని కల్గించవలసిన అవసరం ఉంది.

ఆటలు శరీరారోగ్యానికేగాక మన అభివృద్ధికి కూడ చాల అవసరమని ఆయనన్నారు.

తరువాత పోటీలలో గెలుపొందిన వారికి ఆయన బహుమతుల్ని పంచిపెట్టారు. (పి. టి. ఐ.)

నీరా సంఘాలను ప్రభుత్వమే నిర్వహించాలి

ఆంధ్రప్రదేశ్ గీత పారిశ్రామిక సంఘం విజ్ఞప్తి

విజయవాడ, డిసెం 10

ఆంధ్రప్రదేశ్ గీత పారిశ్రామిక సంఘ కార్యవర్గ సమావేశం శనివారంనాడు యిక్కడ జరిగింది. సంఘాధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న, [ఎం ఎల్.ఏ] అధ్యక్షత వహించారు.

నీరా కొరకు కాటి రెట్టుగీతకు నీరా సహకార సంఘాలనుండి రు. 8-4-0 చొప్పున లైసెన్సు ఫీజును యిటీవల రాష్ట్ర ప్రభుత్వం విధించడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ కార్యవర్గం ఒక తీర్మానం చేసింది.

ఖాదీ గ్రామోద్యోగ బోర్డులాటి తమ సంస్థలు లేక ప్రతినిధుల ప్రత్యక్ష పర్యవేక్షణలో నీరా మరియు బెల్లం సహకార సంఘాల్ని నిర్వహించాలని కూడ కార్యవర్గం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది ఆవిధంగా పోలీసులదాడులు, అవినీతుల నుండి సభ్యుల్ని రక్షించవచ్చునని పేర్కొన్నది.

తాలూకా, జిల్లా ప్రదేశ్ కమిటీలకు దెలిగేట్లను ఎన్నుకోడానికి కార్యక్రమాన్ని నిర్ణయించడానికి ఒక ఉపసంఘం ఏర్పాటు చేయబడింది. 1959 ఏప్రిల్‌లో కాకినాడలో గీత పారిశ్రామికుల ద్వితీయ వార్షిక మహాసభను జరపడానికి కార్యవర్గం నిర్ణయించినది.

సంఘ నిధికి ఒకో రూపాయి చొప్పున విరాళం యివ్వమని నీరా మరియు కాటి బెల్లం సహకార సంఘాల సభ్యులందరికీ కార్యవర్గం విజ్ఞప్తి చేసింది. [ఎ-ఎస్-ఎస్-]

సమాజవికాస కార్యక్రమం

ప్రజలు చొరవ తీసుకుని పాల్గొనాలని ప్రధాని నెహ్రూ

న్యూఢిల్లీ, డిసెం 10

గ్రామస్థులలో ఆత్మసహాయ భావం పెంపొందడం అవసరమని మొన్న ఇక్కడ జరిగిన కేంద్ర సమాజాభివృద్ధి సంస్థ సమావేశం పేర్కొన్నది ఈ సమావేశానికి ప్రధానమంత్రి అధ్యక్షత వహించారు

వర్షాలు తమంతట తామే అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు సిద్ధంగా వున్నారో లేదో పరీక్షించేందుకూ కొన్ని సులభోపాయాలను కనిపెట్టాలని ప్రధాన మంత్రి సూచించారు.

గ్రామాన్ని పరిశుభ్రంగా వుంచడం వంటి ప్రాథమికసమాజాభివృద్ధి కార్యక్రమాలను తమంత తాముగానే పరులపై ఆధారపడకుండా నిర్వహించుకోగలమని నిరూపించుకున్నప్పుడే ఆ ప్రాంతంలో సమాజాభివృద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించాలనీ, లేకపోతే ఆ కార్యక్రమాన్ని ఆ ప్రాంతాలకు విస్తరింప చేయరాదనీ ప్రధానమంత్రి అన్నారు.

ఇప్పుడు అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతున్న బ్లాకులలో ప్రజలు చొరవను బట్టి, తమ బాధ్యతలనునిర్వర్తించుకోవడంలో వారి సామర్థ్యాన్ని బట్టి మాత్రమే అవసరాన్ని సొమ్మును కేటాయించడం జరుగాలనీ చెప్పారు ప్రధానమంత్రి.

గ్రామప్రాంతాలలో అత్యుత్తమ కృషి సాగించిన ప్రజలకు పరిగణనయివ్వాలనీ, వ్యవసాయోత్పత్తులను పెంపొందించడంలో నేమి సహకార సంఘాలను స్థాపించుకోవడంలో నేమి, పంచాయతీలను నిర్వహించుకోవడములోనేమి అత్యుత్తమంగా కృషి సాగించిన గ్రామాలకు బహుమతులిచ్చేందుకు ఒక పథకాన్ని రూపొందించాలనీ యీ కేంద్ర సంఘం సమాజాభివృద్ధి మంత్రిత్వ శాఖను కోరింది.

ఈ సమావేశానికి ప్రధానమంత్రికోడు, శ్రీ వి. టి. కృష్ణమాచారి, శ్రీ గుల్జారీలాల్ నందా, శ్రీ చందూలాల్ త్రివేది, శ్రీ శ్రీమన్ నారాయణ్, శ్రీ టి. ఎస్. సింగ్, శ్రీ ఎస్. కె. డే శ్రీ ఎస్. ఎస్. మిశ్రా ప్రభృతులు హాజరయ్యారు.

ఆంధ్ర విజ్ఞాన లలిత కళాపరిషత్

విజ్ఞాన బాల విహార్ లలిత కళోత్సవాలు

(స్వ వి)

గుంటూరు, డినం 10

ఆంధ్ర విజ్ఞాన లలిత కళాపరిషత్ వారి ఆధ్వర్యమున "విజ్ఞాన బాల విహార్" వారి లలిత కళోత్సవములు మాతేటి గురవయ్య హైస్కూలులో వైభవోపేతంగా జరిగినవి- శ్రీ టి కృష్ణస్వామి చౌదరి [గిద్దలూరు జిల్లా జడ్జి] పక్షాన అధ్యక్షత వహించిరి- ప్రార్థనానంతరము పరిషత్ కార్యదర్శి యింతవరకు పరిషత్ నిర్వహించుచున్న కృషిని వివరించుచూ, జనవరిలో భారత రిపబ్లిక్ దినోత్సవ సందర్భమున జరుపుటకు తీర్మానించిన "బాలల సదస్సు" యొక్క కార్యక్రమాన్ని, ప్రాముఖ్యాన్ని విపులంగా వివరించిరి- అధ్యక్షులు ప్రసంగిస్తూ బాల బాలికల విజ్ఞానాభివృద్ధి పట్ల యీ సంస్థవారు తీసుకుంటున్న శ్రద్ధ ఎంతో ప్రశంసింప తగియున్నదని తమ హర్షాన్ని ప్రకటించారు. తరువాత శ్రీ పాంపర్తి రామమూర్తి "బాలవిహార్" నాటకశాఖనుగూర్చి మాట్లాడుతూ పసిబిడ్డలకు నాటకములను నేర్పుటలో దర్శకులైన శ్రీ మందపాటి రామలింగేశ్వరరావుకు గల నేర్పరితనమును గూర్చి ప్రశంసిస్తూ ప్రసంగించిరి- తదుపరి సక్కుబాయి నాటకములోని "అమాయకత్వపు అత్త" "అమాయకపు భర్త" అను రెండు రంగములు ఏకపాత్రాభినయములుగా ప్రదర్శింపబడినవి- చి॥ కె. ఆర్. నరసింహారావు అత్తగానూ, చి॥ యమ్. యస్. సుందరరావు భర్తగాను నటించిరి- అనంతరము యీ మధ్యనే ఆలిండియా రేడియో [విజయవాడ] కేంద్రము వారి ఆధ్వర్యమున బహిరంగ నాటక రంగమునందు ప్రదర్శింపబడి రేడియో అధికారులు, ప్రేక్షకుల మన్ననలను పొందియున్న "కుశలవ" నాటకమును ప్రదర్శించిరి- యిందులో చిరంజీవులు శాఖాని లక్ష్మీనరసింహారావు, మందపాటి వెంకట రమణారావు, ములుగు కుమారస్వామి, మిత్రానపిన సుందరరావు, మందపాటి సూర్యప్రకాశరావు, కె. ఆర్. నరసింహారావు, భేతనభట్ల వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి, పోచిరాజు అన్నేశ్వరరావు, శిష్ట్లా శరత్చంద్ర, శిష్ట్లా సీతాకుమార్, శిష్ట్లా రామకృష్ణ, వింజమూరి మృణాళిని ప్రభృతులు పాల్గొని తమ పాత్రలను జయప్రదముగా నిర్వహించిరి- పరిషత్ కార్యదర్శి వందన సమర్పణము గావించిరి.

సహకార సమన్వయ భావం పెరగాలి

మద్రాసులో శ్రీ బెజవాడ గోపాలరెడ్డి వివరణ

మద్రాసు, డిసెంబరు 10

రెవెన్యూ, పౌర వ్యయ విషయాలు చూచే కేంద్ర మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి మద్రాసులో మాట్లాడుతూ, అభ్రికపు వ్యాపారస్తులకు కష్టముల్ను శాఖకి, ఇన్‌కంటాక్సు శాఖకి మధ్య సహకారం సమన్వయభావం ఇంకా ఎక్కువ కావాలని విజ్ఞప్తిచేశారు. మైకా వ్యాపారం దక్షిణ భారత దేశపు ఎగుమతి వ్యాపారంలో చాలా ప్రముఖ స్థానం వహించి వున్నదనీ, యీవ్యాపారానికి తగిన ప్రాముఖ్యము యివ్వలేదనీ అన్నారు.

శ్రీ గోపాలరెడ్డి నిన్న కారులో నెల్లూరునుంచి యిక్కడకు వచ్చారు. కష్టమ్సు కలెక్టరు ఆఫీసులో మైకా వ్యాపారస్థులు ఎగుమతిదారులు కలిసి వున్న సమావేశంలో మాట్లాడుతూ ఆయన అలా అన్నారు. మద్రాసు మైకా అసోసియేషను ప్రతినిధులు, కష్టమ్సు, ఇన్‌కంటాక్సుశాఖల సీనియరుఉద్యోగులుహాజరయ్యారు. సమావేశానికి వచ్చినవారిలో మద్రాసు మైకా అసోసియేషను అధ్యక్షులు శ్రీ పి. కోటారెడ్డి, మద్రాసు కష్టమ్సు కలెక్టరు శ్రీ జస్టిస్ సింగ్ ఆంధ్రప్రదేశ్ ఇన్‌కంటాక్సు కమీషనర్ శ్రీ రణదివె వున్నారు.

తమ ప్రసంగంలో శ్రీ గోపాలరెడ్డి మైకా వ్యాపారస్థులు ఉటంకించిన అంశాలనుగురించి ప్రస్తావిస్తూ, అభ్రికం వ్యాపారస్థుల కష్టాలు తగ్గించడానికి ఆయా వ్యవహారాలు చూచే ప్రభుత్వశాఖలు చేతనయినంతచేస్తాయని హామీయిచ్చారు. కానైతే యీ ప్రభుత్వ శాఖలకి అత్యంతమయివసహకారం మైకావ్యాపారస్థులుయివ్వాలి సుమా అని హెచ్చరించారు.

మైకా వ్యాపారస్థుల ప్రతినిధులు తమ నివేదికలో కష్టమ్సు, ఇన్‌కంటాక్సు వ్యవహారాల్లో పరిపాలన రీత్యా తాము ఎదుర్కొంటున్న వివిధ కష్ట నిష్ఠురాలు పేర్కొన్నారు. మద్రాసు కష్టమ్సు కలెక్టరూ ఆంధ్రప్రదేశ్ ఇన్‌కంటాక్సు కమీషనరూ వ్యాపారస్థులు చూపిచెప్పిన అంశాల విషయంలో పరిస్థితి వివరించారు.

తేయాకు పరిశ్రమ

ఆతరువాత శ్రీ హెచ్.సి. కొఠారి నాయకత్వంకింద తేయాకు పరిశ్రమ శాఖాకు ప్రతినిధివర్గం ఒకటి శ్రీ గోపాలరెడ్డిని దర్శించి, తేయాకు విషయంలో ప్రభుత్వం విధించిన కొత్త సుంకం విషయం చర్చించారు ఈ కొత్త సుంకం యీ సంవత్సరం సెప్టెంబరు 27 వ తేదీనుంచి మాత్రమే వేయడం అయిందనీ కనుక యీవిషయంలో యేదో ఒక తీరుమానానికి యిప్పుడప్పుడేరావడం భావ్యంకాదనీ కనీసం ఒక్క బుతువు పాటైనా దీని సంగతి చూడాలనీ మంత్రి యీ ప్రతినిధి వర్గానికి సలహాయిచ్చారు. ఈ విషయం ప్రతి సంవత్సరమున్నూ పరిశీలించగలమని తాము లోక్ సభలో చేసినవాగ్దానం ప్రతినిధివర్గానికి జ్ఞప్తికి తెచ్చారు. శ్రీ గోపాలరెడ్డి విమానంలో ఢిల్లీ వెళ్ళారు.

వ్యవసాయదారుల సదస్సు తీర్మానం

శ్రీ దొడ్డానర్సయ్య సమర్పణ

హైదరాబాద్, డిసెంబరు 10

శ్రీ దొడ్డా నర్సయ్య ఎం.ఎల్.ఏ. యిలా వ్రాస్తున్నారు:

"హుజూరు నగరు తాలూకా వ్యవసాయదారుల ఐక్య సదస్సులో తాలూకాను కొరత ప్రాంతముగా ప్రకటించగలందులకు ప్రభుత్వమును కోరుతూ చేయబడ్డ తీర్మానమును సదస్సు రాయబారవర్గము పక్షమున శ్రీ దొడ్డానర్సయ్య 5-12-58వ తేదీన రెవెన్యూమంత్రి శ్రీ కళావెంకటరావుకు సమర్పించారు. మంత్రి జిల్లా కలెక్టరునుండి తగిన భోగట్టా తెప్పించుకొని పరిశీలిస్తామని చెప్పారు.

అట్టి తీర్మానము ప్రతి నొకదానిని శాసనసభా స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుకు కూడా యీరోజు అందించబడినది. వారు వెంటనే యీ విషయం పరిశీలించుమని మంత్రికి వ్రాస్తానని అన్నారు."

బిటన్‌లో నిరుద్యోగుల సంఖ్య పెరుగుదల

లండన్, డిసెంబర్ 10

1947 మార్చి తరువాత బిటన్‌లో నిరుద్యోగ పరిస్థితి నేడున్నంత తీవ్రంగా మరెన్నడూ లేదని ప్రభుత్వ వర్గాలద్వారా తెలుస్తున్నది.

మొన్నటి నవంబర్ 17 నాటికి 586,000 మంది నిరుద్యోగులు రిజిష్టరు అయినారని కార్మికశాఖ ప్రకటించినది-

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

సాంకేతిక విద్యా శాఖ

హైదరాబాదులోని ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాల, సికింద్రాబాదులోని (బ్రాంచి) సంగీత, నృత్యపాఠశాలలో ప్రవేశం.

దిగువ పేర్కొన్న పాఠశాలలో, సూచించబడిన కోర్సులలో దేనిలోనైనా ప్రవేశం పొందుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి దరఖాస్తులు నిర్ణీత ఫారములలో 28-12-58 న గానీ, తత్పూర్వంగానీ చేరునట్లు పంపవలెను. దరఖాస్తు ఫారములు సదరు పాఠశాలల్లో, పనిచేయు అన్ని రోజులలో పనిచేయు వేళల్లో లభించగలవు. హైదరాబాదులోని సంగీత, నృత్య పాఠశాలలో ఉ॥ 7-30 నుండి 9-30 గం॥ వరకు సా॥ 5-30 గం॥ నుండి 7-30 గం॥ వరకునూ, సికింబాదులోని (బ్రాంచి) సంగీత, నృత్య పాఠశాలలో ఉ॥ 8 గం॥ నుండి 9 గం॥ వరకు, సా॥ 5-30 గం॥ నుండి 6-30 గం॥ వరకునూ, లభించగలవు. సికిందరాబాదు బ్రాంచి పాఠశాల మారేడ్‌పల్లిలో బాలుర సాంకేతిక ఉన్నత పాఠశాల ఆవరణలో వున్నది.

సంస్థ	కోర్సులు
ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాల హైదర్‌గూడ, హైదరాబాద్.	1. హిందూస్థానీ గాత్ర సంగీతం 2. కర్నాటక " " 3. " వయోలిన్ 4. " వీణ 5. సితార్ 6. కథక నృత్యము 7. భరత నాట్యం
సికింబాదాద్, మారేడుపల్లిలోని బాలుర సాంకేతిక ఉన్నత పాఠశాల ఆవరణలో గల సంగీత, నృత్య బ్రాంచి పాఠశాల	1. కథక నృత్యము 2. కర్నాటక వీణ 3. " వయోలిన్ 4. భరత నాట్యం 5. కూచిపూడి నాట్యం

అభ్యర్థులకు ఉండవలసిన విద్యాయోగ్యతలవిషయమై ఏమీ పట్టింపు లేదు. కాని ప్రవేశముగోరు అభ్యర్థి దిగువ పేర్కొన్న భాషలలో దేనిలోనైనను వ్రాయను, చదువను నేర్చియుండవలెను.

1. ఇంగ్లీషు 2. హిందీ 3. మరాటీ 4 తెలుగు 5. కన్నడం 6. హిందూస్థానీ (పర్షియన్) లిపి 7. తమిళం.

1959 జనవరి 1 వ తేదీ నాటికి అభ్యర్థికి 10 సంవత్సరముల లోపు వయస్సు ఉండరాదు.

డైరెక్టరు,
సాంకేతిక విద్యా శాఖ, ఆంధ్రప్రదేశ్
హైదరాబాద్ - (ద)

దరఖాస్తులు కోరబడుచున్నవి.

ది వెటరినరీ హాస్పిటల్ వరంగల్ కేంద్రములో కాంపౌండర్ల శిక్షణ కొఱకు వరంగల్ & ఆదిలాబాద్ జిల్లాలలోని అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తులు 1958 డిశంబరు 15 తేదీ లోపు జిల్లా వెటరినరీ ఆఫీసర్ వరంగల్ (కేంద్రమునకు) అందునట్లు పంపవలెను.

ఈ కోర్సు 1959 జనవరి 1 తేదీ నుండి ప్రారంభించబడి 6 మాసముల కాలము జరుపబడును. శిక్షణ కాలములో అభ్యర్థులకు నెలకు రు. 15/- స్టయిపెండ్ ఇవ్వబడును.

కనీస విద్యా యోగ్యత; వయస్సు: V ఫారం వరకు చదివి 18-22 సంవత్సరముల లోపు వయస్సు కలిగియుండవలెను దరఖాస్తుల వెంట విద్యాయోగ్యత వయస్సుల సర్టిఫికేట్ కాపీలు జతపరచవలెను. లేనియెడల దరఖాస్తులు నిరాకరించబడును.

దరఖాస్తులని కవరుపైన వ్రాసి రిజిస్టరు పోస్టులో పంపవలెను.

(సం) డాక్టర్: ఎం. ఆనందరావు.
బి. ఎమ్ వి ఇ. & వి. జి.
డిస్ట్రిక్టు వెటరినరీ ఆఫీసర్, వరంగల్.

సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

టెండరు నోటీసు

దిగువ సూచించిన సప్లయిలకు వాటికి ఎదురుగా చూపబడిన గడువుకు సప్లయి చేయుటకుగాను ప్రత్యేక సీల్డు కొటేషనులు కోరబడుచున్నవి.

(1) సున్నము (కంకర & షాబాద్ స్టోన్) 1-1-1959 నుండి 31-3-1960 వరకు.
(2) కాల్చిన ఇటుకలు: } 1-1-1959 నుండి
(3) దేశీ పెంకు (కవేలీలు) } 31-12-1959

నిబంధనలు, ఇతర వివరములను పనిచేయు రోజులలో కార్యాలయములో చూడవచ్చును.

కొటేషనులు, సిటీ ఇంజనీరువద్ద వుంచబడిన పెట్టెలో 1958 డిశంబరు 18 తేదీ గురువారము 1-0 గం॥ వరకు వుంచవచ్చును.

(సం) పి. ఆర్. రెడ్డి.
కమీషనర్, సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.

పసందైన 10 వ సంయుక్త వారము

సంగీతా వారి **ఇంటి గుట్టు**

తారలు:- సావిత్రి, ఎన్. టి. రామారావు, రేలంగి, రాజసులోచన,

దిల్‌షాద్ హైదరాబాద్. ప్యారడైజ్ సికిందరాబాద్.

మార్కండేయ- వరంగల్.

(Trupix) త్రిమియా విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

విజయ ప్రొడక్షన్స్

*** మాయా బజార్ ***

[తెలుగు]

తా॥ సావిత్రి, ఎన్. టి. రామారావు, నాగేశ్వరరావు, గుమ్మడి, ఎస్. వి. రంగారావు, రేలంగి, సంధ్య, సూర్యకాంతం, రమణారెడ్డి, మరియు ఆర్. నాగేశ్వరరావు.

సాగర్ హైదరాబాద్.

(Trupix) విజయ విడుదల.

Edited Printed and Published by N.Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd the Golkonda Press Hyderabad (A.P.)